


పర్యాటక.. కడియం!

పచ్చటి నర్సరీలకు.. పర్యాటక శోభ

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కడియం నర్సరీలు.. కంటికి కనిపించే స్వర్గధామం.. వేల రకాల మొక్కలు..అరుదైన పండ్ల జాతులు.. ఔషధ మొక్కలు..ఇదో మొక్కల లోకం..కనువిందు చేసే ప్రపం చం..ఊళ్లకు ఊళ్లలో పరుచుకున్న ఈ వనానికి మరింత హంగులు అద్ది.. మెరుగులు దిద్ది అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించే విధంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో 14 ఏకో టూరిజం ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను నిర్మిస్తుం డగా ఉమ్మడి తూర్పుగోదావరికి కడియం నర్సరీలకు ఆ అవకాశం దక్కింది. టూరిజం శాఖ ఇప్పటికే రూ.4.95 కోట్లతో టెండరు పిలిచింది. కాంట్రాక్టరుతో ఒప్పందం అనంతరం పనులు ప్రారం భమవుతాయి.నర్సరీల్లోని మౌలిక సదుపాయాలు మెరుగు పరిచి..పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేస్తారు.అంతర్గత రోడ్లు, అదనపు హంగులు జోడిస్తారు. వివిధ రకాల మొక్కల ప్రదర్శన, చిన్న ఎగ్జిబిషన్లు,సీజనల్ పుష్పోత్స వాలు, గోదారోళ్ల రు చుల రెస్టారెంట్లు, కాఫీ షాపులు, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్, పార్కింగ్ ఏరియాలు,కాలువగట్టు బ్యూటిఫికేషన్, బోటింగ్ ఏర్పా టు చేస్తారు. పర్యాటకుల అభిరుచికి అనుగుణంగా ఒక పెద్ద ఆర్చిని నిర్మిస్తారు. పొట్టి లంక నుంచి కడియపులంక వరకూ 28 స్టాల్స్‌ని నిర్మి స్తారు. పర్యాటకులకు వసతి కల్పిస్తారు. నర్సరీలతో ముడిపడిన అనుబంధ రం గాలపై కూడా దృష్టి సారి స్తారు. మొత్తంగా కడియం నర్సరీలను విదేశీ పర్యాటకులు సైతం ఔరా అనే విధంగా తీర్చిదిద్దు తారు.కడియం, కడియ పులంక, వేమగిరి, మురముండ, మాధవరాయుడుపాలెం, జేగురుపాడు, దుళ్ల, కడియపుసావరం, మండపేట రూరల్ మండలంలోని పాలతోడు, వెలగతోడు తదితర ప్రాంతాల్లోని సుమారు 5 వేల ఎకరాలకుపైగా నర్సరీలు విస్తరించి ఉన్నాయి.


కడియంలో రూ.5 కోట్లతో అభివృద్ధి చేయనున్న ఎకో టూరిజం ఎక్స్‌పీరియన్స్ సెంటర్



అందంగా తీర్చిదిద్దుతాం: కలెక్టర్

కడియం నర్సరీలను పర్యాటకపరంగా తీర్చిదిద్దే విధంగా ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. దీంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి. గ్రీన్ ఆర్గానిక్ వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువులను తయారు చేయిస్తాం.



అంతర్జాతీయ ఖ్యాతి ఖాయం: మంత్రి దుర్గేష్

కడియం నర్సరీలకు అంతర్జాతీయంగా ఖ్యాతిని తీసుకొస్తాం. ఈకో టూరిజం ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం. కాలువ గట్టును కూడా అభివృద్ధి చేస్తున్నాం.



అలా.. కొనిచ్చేద్దాం!

శ్రావణమాసం వచ్చిందంటే బంగారానికి ఎక్కడ లేని డిమాండ్ వచ్చి పడేది.. ఎందుకంటే ప్రతి కుటుంబంలో ఒక గ్రాము లక్ష్మీదేవి రూపు కొనుగోలు చేయాలనే తలంపు ఉండేది.. ప్రస్తుతం పెరిగిన ధరల నేపథ్యంలో గ్రాము బంగారం మోయలేక చాలా మంది కాణి రూపుల వైపు చూస్తున్నారు.. మరికొంత మంది అయితే బంగారానికి ప్రత్యామ్నాయం ఏమిటా అని ఆలోచిస్తున్నారు..

రూపుల ధరలు ఇలా..

కాణిఎత్తు	200మిల్లీలు	రూ.2,280
అర్ధనా	350మిల్లీలు	రూ.3,800
అణా	700మిల్లీలు	రూ.7,300
అరగ్రాము		రూ.5,300
గ్రాము		రూ.10,250



గ్రాము రూపు కొనాలన్నా కష్టమే

- శ్రావణంలోనూ బంగారమే!
- కాణి రూపులకు డిమాండ్
- పెరిగిన బంగారం ధరలే కారణం
- ప్రస్తుతం తులం రూ.99,930
- గ్రాము రూపు రూ.10,250
- కొనుగోలుదారుల వెనకడుగు
- ఆచితూచి వ్యాపారుల అడుగులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

శ్రావణం అంటేనే సర్వ శుభకరం.. శుభ ఘడియలే..పండుగలు, వివాహాలు, గృహ ప్రవేశాలు,పూజలు,నోములు, వ్రతాలు.. ఇలా ఈ మాసమంతా శుభకార్యాలు, ఆధ్యాత్మిక శోభతో అలరారుతుంది.అమ్మవార్ల ఆలయాలు కిటకిటలాడుతుంటాయి. మహిళలు ఈ మాసమంతా ఇంటిని లక్ష్మీదేవి ఆలయంగా భావిస్తూ ధూప, దీప నైవేద్యాలతో కొలుస్తారు. ఇక ఇది ముహూర్తాల నెల కావడంతో బంగారానికి డిమాండ్ ఉన్నా.. మంగళ సూత్రాలు, తాడు, ఉంగరాలు వంటి ప్రధానమైన వాటితో సరిపెడుతున్నారు. పసిడి ధరలు పరిగణనలోకి తీసుకుని వరలక్ష్మి రూపులు కాణితో సరిపెడుతున్నారు.

అపురూపుమే!

శ్రావణంలో వరలక్ష్మీ వ్రతానికి ఎంత విశిష్టత ఉందో.. పసిడికీ అంతే ప్రాధాన్యం ఇస్తారు. వ్రతంలో లక్ష్మీదేవి మెడలో రూపును అలంకరించి ఆ అమ్మవారు తన ఇంట కొలువైనట్టు భావిస్తారు.కానీ ప్రస్తుతం బంగారం గారం పోతోంది. గతంలో గ్రాము రూపును అలంకరించిన వాళ్లు ఈసారి కాణి ఎత్తుకూ జంకే విధంగా ధరలున్నాయి. రూపు కొనాలంటే రుణం తప్పదనే నానుడికి జీవం పోస్తున్నాయి.కొన్ని బంగారు దుకాణాల వారు అసలు రూపు జోలికి వెళ్లడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకో వచ్చు.

ఏడాదిలో రూ.29 వేలు పెరుగుదల

బంగారం ధరలు గత మూడేళ్ల నుంచీ పరుగులు పెడుతున్నాయి. గత ఏడాది ఇదే నెలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.70 వేలు ఉంది. శనివారం చూస్తే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,930లు ఉంది. 22 క్యారెట్ల ధర రూ.91,600 ఉంది. దీంతో గ్రాము రూపునకు రూ.11 వేలు వెచ్చించాల్సి వస్తోంది. 700 మిల్లీ గ్రాములు అణా ఎత్తుకు రూ.8 వేలు, 350 మిల్లీల అర్ధనాకు రూ.4 వేలు చెల్లించాల్సి వస్తోంది. కనీసం 200 మిల్లీల కాణి ఎత్తు కొందామన్నా రూ.2500 వరకూ ఉంది. ఇది ఒకసారి కిందపడితే మళ్లీ కంటికి కనిపించనంత పరిమాణంలో ఉంటుంది.ప్రస్తుత ధరలు చూస్తే వెండి రూపులకు డిమాండ్ పెరగొచ్చని చెబుతున్నారు. వెండి కేజీ రూ.1,18,000లు ఉంది. ఇత్తడి, రాగి రూపుల ప్రసక్తి ఇప్పటి వర కూ లేదు. బంగారం ధరలను బట్టి అవి కూడా మార్కెట్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

రూ.200 కోట్ల వ్యాపారం?

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 50 వరకూ పెద్ద మాల్స్ ఉండగా.. 2 వేల వరకూ మామూలు దుకాణాలు ఉన్నాయి. ఓ మూడేళ్ల కిందట వరకూ శ్రావణం వచ్చిందంటే సుమారు రూ.200 కోట్ల వ్యాపారం జరిగేది. దీంట్లో రూ.50 కోట్ల వరకూ రూపుల వ్యాపారమే ఉండేది. కానీ ఇప్పుడు ఆ అంకె కాస్త అటూ ఇటుగా అలాగే ఉన్నా కొనుక్కొనే వారి సంఖ్య మాత్రం తగ్గినట్లు కనిపిస్తోంది.ఇప్పుడు గ్రాము రూ.10 వేల చొప్పున ఓ వంద రూపులు అమ్మితే రూ.కోటి వ్యాపారం జరిగిపోతోంది. ప్రస్తుత ధరల వల్ల జనం వెనక్కి తగ్గుతుండడంతో వ్యాపారులు వెన కడుగు వేస్తున్నారు. రూపుల వ్యాపారాన్ని ఈసారి విరమిం చుకున్నా మని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. అయితే శ్రావణం, ముహూర్తాల వల్ల ఓ 20 రోజుల నుంచీ వ్యాపారం బాగానే జరుగుతోం దని మరికొందరు అంటున్నారు. ఇక సెంటి మెంటుగా..ఎప్పుడూ గ్రాము రూపే అని భావించే వాళ్లు అప్పు చేసైనా కొంటున్నారు.

తాళికట్టు..శుభవేళ..

మూఢం కారణంగా 48 రోజుల పాటు శుభ ముహూర్తాలు లేవు. దీంతో పసిడి విక్రయాలు నెమ్మదించాయి. శ్రావణమాసం ఈ శుక్రవారం 25వ తేదీ నుంచి ప్రారంభం కావడంతో మళ్లీ పసిడి కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయని భావిస్తున్నారు.జూలై నెలలో 26, 30, 31 ఆగస్టులో 1, 3, 5, 7 నుంచి 14, 17 తేదీల్లో శుభ ముహూర్తాలు ఉన్నాయి.శ్రావణం తర్వాత ఆగస్టు 21 నుంచి భాద్రపద మాసం ప్రారంభమవుతుంది. శూన్యమాసం కాబట్టి ముహూర్తాలు ఉండవు. మళ్లీ సెప్టెంబరు 23 నుంచి ఉంటాయి. 8న వరలక్ష్మీ వ్రతం,16 శ్రీ కృష్ణాష్టమి ఉన్నాయి.

ఈఎస్‌ఐ ఆసుపత్రి ప్రారంభించేదెవరు!

ఆసుపత్రికి చేరుతున్న సామగ్రి - రేపు ప్రారంభమని వినికిడి

రాజమహేంద్రవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం ఉత్తుత్తి పనులకు అంతెత్తు శిలాఫలకాలు వేసి ఆడంబరంగా ప్రారంభోత్సవాలు చేయడం జనం చూశారు. నిధుల్లేక పోయినా కార్యక్రమాలు మాత్రం అట్టహాసంగా ఉండేవి. అయితే కూటమి ప్రభుత్వంలో తాము చేసిన మంచినీ చెప్పుకోడానికి నాయకులకు సమయం లేనట్లుగా కనిపిస్తోంది. అది కేంద్రం పరిధి అని ఒకరు, రాష్ట్రం పరిధి అని మరొకరు మొత్తానికి అవగాహనా లేమితో చేసిన మేలును రెండింటికీ చెడ్డ రేవడిలా చేస్తున్నారు. రాజమహేంద్రవరంలో 6 ఎకరాల్లో 14 వేల చదరపు మీటర్లలో రూ.56 కోట్లతో 12 డిస్పెన్సరీల పరిధిలో కార్మికులకు సేవలందించేందుకు ఈఎస్‌ఐ ఆస్పత్రిని అధునాతనంగా నిర్మించారు. 2019కి ముందు అప్పటి టీడీపీ ప్రభు త్వ చొరవతో కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసింది. తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో నత్తనడక తప్పలేదు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేయడంతో మొత్తానికి నిర్మాణం పూర్తయింది. ఈ నెల 9న కేంద్రం ఆధీనంలోని ఈఎస్‌ఐ ఆస్పత్రిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించింది.అప్పటి నుంచీ పాత ఆస్పతి నుంచి కొత్త భవనంలోకి నెమ్మదిగా సామగ్రిని తరలిస్తున్నారు. సోమవారం నుంచి సేవలను కొత్త భవనంలో ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇంతా చేసి నిశ్శబ్దంగా ప్రారంభం కావడంపై విమర్శలు వినవస్తున్నాయి.ఊళ్లో ఎంపీ పురందేశ్వరి,పక్కనే కార్మిక మంత్రి సుభాష్,ఇక్కడే జిల్లా మంత్రి దుర్గేశ్ ఉన్నా ఆస్పత్రి అనాథలా సేవ ల ను ఆరంభించాల్సి రావడంపై పలువురు మండిపడుతున్నారు.చేసిన మేలు చెప్పుకోవ డంలో ఎందుకింత అలసత్వమని ప్రశ్నిస్తున్నారు.


ఈఎస్‌ఐ ఆసుపత్రికి చేరుతున్న సామగ్రి

వేతన ఒప్పందంపై పేపరుమిల్లు యాజమాన్యం అంగీకారం

రాజమహేంద్రవరం సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఏపీ పేపరు లిమిటెడ్ కార్మికులు చేపట్టిన సుదీర్ఘపోరాటం ఫలించిందని ఏపి పేపరుమిల్లు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు అరుణ్ తెలిపారు. ఈమేరకు శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.విజయవాడలో కార్మిక శాఖ ఉన్నతాధికారులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణలో శుక్రవారం పేపరుమిల్లు యాజమాన్య ప్రతినిధులు ,కార్మిక సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో జరిగిన చర్చల్లో యాజమాన్యం దిగొచ్చిందని పర్మినెంట్ కార్మికుడికి నెలకు రూ.5,800 వేతన పెంపుదలకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. టీఏ, డీఏ, ఏరియర్స్ , కాంట్రాక్టుకార్మికుల జీతం పెంపుదల అంశాలు బుధవారం మీటింగ్‌లో ఫైనల్ చేయాలని ఉభయులు అంగీకరించినట్టు పేర్కొన్నారు.

నేడు ఆన్‌లైన్ పరీక్ష ఎక్కడ?

ఎయిడెడ్ పోస్టుల భర్తీకి పరీక్షా కేంద్రాల కేటాయింపులో గందరగోళం

- ఒక్కొక్కరికి రెండేసి హాల్ టిక్కెట్లు
- రెండు వేర్వేరు పరీక్షా కేంద్రాలు
- అయోమయంలో అభ్యర్థులు

రాజానగరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి సంబంధించి ఆదివారం పరీక్షల నిర్వహణపై అభ్యర్థులు అయోమయానికి లోనవుతున్నారు. కొంతమూరులోని ఈఏఆర్ ఎయిడెడ్ స్కూల్‌లో ఉపాధ్యాయుల పోస్టుల నియామకానికి సంబంధించిన రాత పరీక్షను నిర్వహిస్తున్నట్టుగా అభ్యర్థులకు కాల్ లెటర్లు అందాయి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో హాల్ టిక్కెట్లు తీసుకోవాలని డీఈవో కార్యాలయం నుంచి ఫోన్ల ద్వారా సమాచారం అందిందని.. కాకినాడలో ఆన్‌లైన్ పరీక్ష ఉంటుందని చెబుతున్నారు. ఈ విషయమై కాల్ లెటర్ పంపిన కరస్పాండెంట్‌ని వివరణ కోరగా ఆన్‌లైన్‌లో వచ్చిన హాల్ టిక్కెట్లకు మాకు సంబంధం లేదని, మేము కోర్టుకు వెళ్లామని కోర్టు వారు ఆన్‌లైన్ ద్వారా జరిగిన పరీక్షల ఫలితాలు ప్రకటించవద్దని కోర్టు తీర్పు ఇచ్చినట్టుగా కరస్పాండెంట్ చెబుతున్నారన్నారని అభ్యర్థులు వాపోతున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నామని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు.శంఖవరం మండలం కత్తిపూడి చెందిన బి.లావణ్యకు రాజమహేంద్రవరంలోని రాజీవ్‌గాంధీ కళాశాల పరీక్షా కేంద్రంలో పరీక్షకు హాజరుకావాలని ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌లో వచ్చింది.. కొంతమూరులోని ఈఏఆర్ ఎలిమెంటరీ స్కూల్ పరీక్షా కేంద్రంలో పరీక్షకు హాజరుకావాలని కరస్పాండెంట్ కె.ప్రభాకరరావు నుంచి మరో కాల్ లెటర్ వచ్చింది. ఈఏఆర్ ఎలిమెంటరీ పాఠశాలలో 8 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి 1200 మంది అభ్యర్థులకు ఇదే విధంగా రెండు హాల్ టిక్కెట్లు, రెండు వేర్వేరు పరీక్షా కేంద్రాలకు సంబంధించి హాల్ టిక్కెట్లు అందాయన్నారు. దీంతో అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు.

ఆగస్టు 1 నుంచి ఆటోమ్యుటేషన్

సచివాలయ అడ్మిన్ల శిక్షణలో డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ

రాజమహేంద్రవరం సిటీ,జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఇళ్లు,ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాగానే యజమాని పేరున ఆస్తి బదలాయింపు (మ్యుటేషన్) ఆటోమెటిక్‌గా జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సచివాలయాల అడ్మిన్లకు ఆటోమ్యుటేషన్ విధానంపై శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోమ్యుటేషన్ విధానాన్ని వచ్చే నెల 1 నుంచి అమలు చేస్తుందన్నారు. ఎసెస్‌మెంట్ నెంబరు కలిగి ఆస్తి మొత్తంగా అమ్మకం జరిగిన ఇళ్లు, ప్లాట్లకు ఈ విధానం వర్తిస్తుందన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆరంభం కాగానే ఆ వివరాలు కార్పొరేషన్ ఈఆర్‌పీ ఆన్‌లైన్ విధానంతో అనుసంధానమై పన్ను వివరాలు పరిశీలించి బకాయిలు ఉంటే అవి చెల్లించిన పిదప ఆటోమ్యుటేషన్ సర్టిఫికెట్ జనరేట్ అవుతుందన్నారు. దీని ద్వారా ఆస్తి పన్ను బదలాయింపు మార్గం సులభతరమవుతుందన్నారు. జిల్లా రిజిస్ట్రార్ సత్యనారాయణ మాట్లాడుతూ వినూత్న డిటిటల్ విధానాన్ని మునిసిపల్, రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా అందుబాటులోకి తీసుకువచ్చాయని చెప్పారు.ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా 17 నగరాలు, పట్టణాలకు విస్తరించేందుకు రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ సిద్ధమైందని చెప్పారు. ఖాళీ స్థలం కొనుగోలు చేసినా ఇదే విధానంలో మ్యుటేషన్ జరుగుతుందన్నా రు. అయితే యజమాని అప్పటికే వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ చెల్లిస్తుండాలని చెప్పారు.కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్లు సిహెచ్.శ్రీనివాసరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ

కొత్త నేతలెవరో!

టీడీపీ కమిటీల ఏర్పాటు



- ఇప్పటికే పలువురి పేర్లు ప్రతిపాదన
- ఐవీఆర్‌ఎస్ ద్వారా అధిష్ఠానం పరిశీలన
- జిల్లా అధ్యక్షుడి విషయంలోనూ ఆరా

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

అధికార తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పోటీ బాగాపెరిగింది. మే నెల చివరలో మహానాడు జరిగే సమయానికి సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఇంకా పూర్తి కాలేదు. కొన్ని నియోజకవర్గాల్లో చాలా వరకూ ప్రతిపాదనల వరకూ రాగా..ఇంకా కొన్ని నియోజకవర్గాల్లో సమస్యగానే ఉంది. మహానాడు ముందు షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయిలో కుటుంబ సాధికారిక సారథులు, బూత్ కన్వీనర్, యూనిట్, క్లస్టర్ కమిటీలను పూర్తి చేశారు. తర్వాత గ్రామ కమిటీలు పూర్తి చేశారు. మండల, నగర, పట్టణ స్థాయి కమిటీలు, వాటి అనుబంధ కమిటీలపై దృష్టి పెట్టారు. ఈ కమిటీలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల సమక్షంలో ఎన్నికలు నిర్వహించి ఆయా కమిటీలకు పేర్లను ప్రతిపాదించమని చెబుతోంది.కానీ క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఎన్నికల ముందు పార్టీని నడిపించిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలనే ఒత్తిళ్లు ఆయా శాసనసభ్యులు మీద ఎక్కువగా ఉన్నాయి.ఈ నేపథ్యంలో పరిశీలకుల సమక్షంలోనే కమిటీలను ఎంపిక చేసి అధిష్ఠానానికి ప్రతిపాదనలు పంపుతున్నారు. ఇప్పటివరకూ రాజమహేంద్రవరం సిటీ, రూరల్, రాజానగరం , నిడదవోలు మండల, టౌన్ కమిటీలను ప్రతిపాదించి పంపారు. కానీ కొవ్వూరులో తేలలేదు. గోపాలపురం నియోజకవర్గం పరిధిలో ద్వారకాతిరుమల మండల పార్టీ అధ్యక్షుడిగా లంక సత్యనారాయణ పేరు ప్రతిపాదించారు. అనపర్తిలో టౌన్ కమిటీ ప్రెసిడెంట్‌గా ప్రస్తుతం ఉన్న కర్రి వెంకటరెడ్డి పేరునే ప్రతిపాదించారు. మిగతా మండలాల అధ్యక్షులను పాతవారినే కొనసాగిస్తారా, లేదా కొత్తవారికి అవకాశం ఇస్తారా అనేది స్పష్టత లేదు. ఇక్కడ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ నుంచి గెలవడంతో..టీడీపీ బాధ్యతలను ఆయన కుమారుడు మనోజ్‌రెడ్డి చూస్తున్న సంగతి తెలిసిందే. ఇక కొవ్వూరులో పార్టీలో గ్రూపుల సమస్య ఉంది. ఇక్కడ ఇంత వరకూ కమిటీల నియామకంపై సరైన మీటింగ్ జరపకపోవడం గమనార్హం. చాగల్లు మండలం నుంచి బొడ్డు కేశవ, గూడ పాటి వెంకట్ తదితరులు పోటీ పడుతుండగా, కొవ్వూరు టౌన్ నుంచి అక్కిన రాంబాబు తదితరులు ఆశిస్తున్నారు. తాళ్లపూడి మండల పార్టీ అధ్యక్షుడు నామా పరమేష్ ఉన్నారు. ఆయనను మారుస్తారనే ప్రచారం ఉంది. కొవ్వూరు రూరల్ మండల పార్టీ అధ్యక్ష పదవికి దాయన రామకృష్ణతో పాటు పలువురు పోటీ పడుతున్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకా తిరుమల కమిటీ ప్రతిపాన పూర్తయింది. మిగతా మూడు మండలాల కమిటీలు తేలలేదు. ఇక్కడ ఒక కమిటీ అయినా బీసీలకు ఇవ్వాలనే వాదన ఉంది.త్వరగా కమిటీలకు పేర్లు ప్రతిపాదించాలని అధిష్ఠానం నుంచి తీవ్ర ఒత్తిడి ఉంది. అన్నీపూర్తయిన తర్వాత వాటిని అధికారికంగా అధిష్ఠానం ప్రకటించనుంది. తర్వాత జిల్లా కమిటీని ప్రకటించనుంది. మాజీ మంత్రి కెఎస్.జవహర్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులు కావడంతో జిల్లా అధ్యక్ష పదవి ఖాళీ అయింది.దీంతో కొత్త కమిటీని నియమించాల్సి ఉంది.ఈ మేరకు అధిష్ఠానం ఆరా తీస్తుంది.

మండల పార్టీ అధ్యక్షులు వీరే?

జిల్లాలో అన్ని మండలాల కమిటీల పేర్లను . నగర, పట్టణ కమిటీల పేర్లను అధిష్ఠానానికి పంపారు. రాజమండ్రి సిటీ టీడీపీ అధ్యక్షుడిగా మజ్జి రాంబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా ఉప్పులూరి జానకిరామయ్య, ప్రధాన కార్యదర్శిగా బుడ్డిగ రాధా, కోశాధికారిగా శెట్టి జగదీశ్ పేర్లు ప్రతిపాదించినట్టు సమాచారం.రూరల్ మండల అధ్యక్షుడిగా మత్సేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దండమూడి తేజ, కడియం మండల పార్టీ అధ్యక్షుడిగా వెలుగుబంటి రఘురాం, ప్రధాన కార్యదర్శిగా వాసంశెట్టి బాలాజీ పేర్లు ప్రతిపాదించినట్టు తెలిసింది. రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండల పార్టీ అధ్యక్షుడిగా జి.తిమ్మారావు, కోరుకొండ పార్టీ అధ్యక్షుడిగా దూది కాంతారావు, రాజానగరం మండల పార్టీ అధ్యక్షుడిగా గంగిశెట్టి చంటిబాబు పేర్లు ప్రతిపాదించారు. ఇక నిడదవోలు నియోజకవర్గం పరిధిలో నిడదవోలు టౌన్ అధ్యక్షుడిగా కొమ్మిన వేంకటేశ్వరరావు, నిడదవోలు రూరల్ మండల అధ్యక్షుడిగా వెలగన సూర్యనారాయణ, ఉండ్రాజవరం మండల పార్టీ అధ్యక్షుడిగా సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల పార్టీ అధ్యక్షుడిగా అతికాల శ్రీను పేర్లు ప్రతిపాదించినట్టు సమాచారం. మిగతా చోట్ల నుంచి కూడా ప్రతిపాదనలు వెళ్లాయి. అధిష్ఠానం ఐవీఆర్‌ఎస్ సర్వే నిర్వహిం చి నేతలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటుంది. అక్కడ లభించిన అభిప్రాయాల మేరకే వీరి నియామకాన్ని అధిష్ఠానం ధ్రువీకరిస్తుంది. ఇక అనుబంధ కమిటీల పేర్లను వెంటనే ఇవ్వాలని అధిష్ఠానం ఒత్తిడి చేస్తుంది. కానీ కొందరు ఇంకా జాప్యం చేస్తున్నారు. దీనికి కారణం ఇటీవల అన్ని వర్గాల నుంచి నాయకత్వం కోసం పోటీ పెరిగింది. అందరూ తమకు ముఖ్యపదవులు కావాలని కోరుతున్నారు.నేత ల ఎంపిక నాయకులకు సవాల్‌గా మారింది.



వరద గోదావరి 6

కురిసింది వాన

రాజమహేంద్రవరం సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరపిలేకుండా వానలు పడుతున్నాయి. జిల్లాలో గడచిన 24 గంటల్లో 316.4 మి.మీ వర్షపాతం నమోదైనట్టు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం వేకువ జాము నుంచి జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో వర్షం కురిసింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.జిల్లాలో అత్యధికంగా కోరుకొండ మండలంలో 32.2 మి.మీ వర్షం కురిసింది.అత్యల్పంగా రాజమహేంద్రవరం అర్బన్‌లో 4.6 మి.మీ వర్షం కురిసింది. ఇక రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో సీతానగరంలో 32.0 మి.మీ రంగంపేటలో 24.0 మి.మీ, రాజానగరంలో 19.6 మి.మీ, గోకవరంలో 12.8 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్‌లో 12.8 మి.మీ, అనపర్తిలో 11.4 మి.మీ, బిక్కవోలులో 7.4 మి.మీ, కడియంలో 7.4 మి.మీ వర్షపాతం నమోదైంది. కొవ్వూరు డివిజన్‌లో తాళ్లపూడి మండలంలో 29.0 మి.మీ, ఉండ్రాజవరంలో 25.2 మి.మీ, పెరవలిలో 22.8 మి.మీ, నిడదవోలులో 20.2 మి.మీ, గోపాలపురంలో 16.6 మి.మీ, నల్లజర్లలో 14.4 మి.మీ, దేవరపల్లిలో 9.4 మి.మీ, చాగల్లులో 8.6 మి.మీ, కొవ్వూరులో 4.6 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 16.7 శాతం వర్షం కురిసింది.

త్వరలో కాకినాడ, కోనసీమలో సీప్లేన్లు

రాజమహేంద్రవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : టూరిజం అభివృద్ధిలో భాగంగా త్వరలో కాకినాడ,బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో సీప్లేను సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు.నీటిలో ఎగిరే విమానాలతో ఈ ప్రాంతాలను అలరించనున్నారు.ఈ మేరకు కేంద్రం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.వీటితో పాటు రాష్ట్రంలో అరకు, గండికోట, లంబసింగి,నరసాపురం, ప్రకాశంబ్యారేజి, శ్రీశైలం, రుషికొండ, తిరుపతి, నాగార్జున సాగర్‌లలో సీప్లేన్‌లను నిర్వహిస్తారు. ఇప్పటికే టెండర్లు పిలవడానికి ఎయిర్‌లైన్ ఆపరేటర్లకు లెటర్ ఇండెంట్ కూడా ఇచ్చినట్టు ఓ అధికారి తెలిపారు.గతంలో రాజమహేంద్రవరం అఖండ గోదావరిలో కూడా సీప్లేన్ నిర్వహణ ప్రతిపాదన ఉంది. కానీ ప్రస్తుతం ప్రస్తావన లేదు.



ఉచిత గ్యాస్.. బుక్ చేశారా?

- రెండో ఉచిత సిలిండరు బుకింగ్‌కు నెలాఖరు వరకే సమయం
- 31వ తేదీతో గడువు ముగింపు
- ఆగస్టు 1 నుంచి మూడో సిలిండరు బుకింగ్ ప్రారంభం
- నవంబర్ నెలాఖరు వరకు దీనికి గడువు
- తొలి సిలిండర్ బుక్ చేసుకున్నది 12 లక్షల 56 వేల మంది..
- రెండో సిలిండర్ ఇప్పటికే బుక్ చేసుకున్న వారు 12 లక్షల11 వేల మంది

ఇక ఐదురోజులే మిగిలింది.. దేనికీ అనుకుంటున్నారా..? ఉచిత 'గ్యాస్' సిలెండర్ పొందడానికి.. ఈనెలాఖరు వరకే సమయం ఉంది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం-2 ఉచితగ్యాస్ సిలిండర్ల పథకానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. మొదటి సిలిండర్‌ను పెద్దఎత్తున లబ్ధిదారులు బుక్ చేసుకుని లబ్ధిపొందగా ప్రస్తుతం రెండో సిలిండర్ బుకింగ్ నడుస్తోంది.

కలెక్టరేట్(కాకినాడ), జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దీపం-2 పథకం 2024 నవంబరులో ప్రారంభమైంది. కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను పేదలకు ఉచితంగా ఇవ్వాలనే మహా సంకల్పంతో దీన్ని ప్రారంభించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 14 లక్షల మంది దీనికి అర్హులు ఉన్నారు. దీనిలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం 12 లక్షల 56 వేల మంది బుకింగ్ చేసుకున్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో రూ.108 కోట్లు సబ్సిడీ సొమ్ము జమ అయింది. 2024, నవంబరు నుంచి 2025, మార్చి నెలాఖరు వరకు బుకింగ్స్ జరిగాయి. లక్షా 44 వేల మంది వివిధ కారణాల వల్ల తొలి గ్యాస్ సిలిండర్లకు బుకింగ్ చేసుకోలేకపోయారు. రెండో ఉచిత గ్యాస్ సిలిండరు పథకానికి గత ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఈనెలాఖరుతో గడువు ముగుస్తోంది. రెండో గ్యాస్ సిలిండరుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటివరకు 12 లక్షల 11వేల మంది బుకింగ్ చేసుకున్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో రూ.99 కోట్ల సబ్సిడీ సొమ్ము జమ అయింది. లక్షా 89 వేలమంది ఇంకా బుకింగ్ చేసుకోవాల్సి ఉంది. ఐదురోజులు మాత్రమే దీనికి గడువు ఉంది. ఈలోపు రెండో గ్యాస్ సిలిండరు బుకింగ్ చేసుకోకపోతే తర్వాత అవకాశం ఉండదు. ఆగస్టు 1 నుంచి మూడో ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమవుతుంది. జిల్లాల వారీగా పరిశీలిస్తే...

కాకినాడ జిల్లాలో..

కాకినాడ జిల్లాలో తొలి గ్యాస్ సిలిండరుకు 4 లక్షల 50వేలమంది బుకింగ్ చేసుకోగా రూ.39 కోట్ల 51లక్షలు బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. రెండో గ్యాస్ సిలిండరుకు 4లక్షల 52వేలమంది ఉచిత గ్యాస్‌కు బుకింగ్ చేసుకోగా రూ.35 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. మిగిలిన వారికి కూడా వారం రోజుల్లో జమ కానుంది.

కోనసీమ జిల్లాలో..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో తొలి ఉచిత గ్యాస్ సిలిండరుకు 3లక్షల 95 వేలమంది బుకింగ్ చేసుకోగా రూ.34కోట్ల 10 లక్షలు జమయింది. రెండో గ్యాస్ సిలిండరుకు 3 లక్షల 67వేల మంది బుకింగ్ చేసుకోగా రూ.31 కోట్ల 14 లక్షలు బ్యాంకు ఖాతాల్లో జమ అయిందని అధికారవర్గాలు తెలిపాయి.

తూర్పుగోదావరి జిల్లాలో..

తూర్పుగోదావరి జిల్లాలో తొలి ఉచితగ్యాస్ సిలిండరుకు 4 లక్షల 5వేలమంది బుకింగ్ చేసుకోగా రూ.35 కోట్ల 50లక్షలు జమ అయింది. రెండో గ్యాస్ సిలిండరుకు 3లక్షల 78వేల మంది బుకింగ్ చేసుకోగా రూ.31కోట్ల 64లక్షలు బ్యాంకు ఖాతాల్లో జమ అయింది.

ఆగస్టు 1నుంచి మూడో సిలిండరు బుకింగ్ చేసుకోవాలి

ఆగస్టు 1 నుంచి లబ్ధిదారులు మూడో సిలిండరుకు బుకింగ్ చేసుకోవచ్చు. బుకింగ్ చేసుకున్న సొమ్ములు జమ కానివారికి మరో వారంరోజుల్లో జమ అవుతాయి. దీపం-2 గ్యాస్ పథకంలో అర్హులు అందరూ బుకింగ్ చేసుకోవచ్చు. ఏమైనా సందేహాలుంటే పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలి. టోల్‌ఫ్రీ నెంబరు 1967కి కూడా కాల్ చేయవచ్చు.

- సత్యనారాయణరాజు, పౌరసరఫరాల శాఖాధికారి, కాకినాడ జిల్లా



రావులపాడు ప్రభుత్వ పాఠశాలలో యు ఆకారంలో బెంచీలు ఏర్పాటుచేసిన ఉపాధ్యాయులు

నో బ్యాక్ బెంచ్!

రావులపాడు ప్రభుత్వ పాఠశాలలో వినూత్న ప్రయోగం

యు ఆకారంలో బెంచీల ఏర్పాటు

రావులపాలెం, జూలై 26(ఆంధ్రజ్యోతి): క్లాస్‌రూమ్‌లో బ్యాక్ బెంచీలో కూర్చునే విద్యార్థులంటే అల్లరి చేసేవారనో, సరిగ్గా చదవని వారనో ప్రచారం. క్లాస్‌రూమ్‌లో బెంచీ వెనుకాల బెంచీ ఉండడం వల్ల పాఠంచెప్పే ఉపాధ్యాయుల దృష్టి కూడా వెనుక ఉన్న విద్యార్థులపై తక్కువగా ఉంటుంది. విద్యార్థులంతా ఉపాధ్యాయులకు కనిపించేవిధంగా బ్యాక్ బెంచీ విధానానికి స్వస్తి పలకాలనే సంకల్పంతో రావులపాలెం మండలం రావులపాడు హైస్కూల్‌లో ఉపాధ్యాయులు వినూత్న ప్రయత్నం చేశారు. పాఠశాలలో యు ఆకారంలో బెంచీలు ఏర్పాటుచేసి అందరూ విద్యార్థులు ఉపాధ్యాయులకు కనిపించే విధంగా విద్యాబోధన చేపట్టే ప్రయోగం చేశారు. గత ఏడాది వినేష్‌విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన మళయాళం సినిమా స్థానార్థి శ్రీకుట్టన్ క్లైమాక్స్ సీన్ స్ఫూర్తితో తొలుత కేరళలోని పాఠశాలలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇదే తరహాలో ఇటీవల తిరుపతి జిల్లాలో కూడా యు ఆకారంలో బెంచీలు ఏర్పాటుచేసి విద్యాబోధనచేసే ప్రయోగం చేశారు. దీంతో బ్యాక్ బెంచీ విధానానికి స్వస్తి పలకాలనే విధానంతో విద్యార్థులందరి ముఖాలు స్పష్టం గా ఉపాధ్యాయులకు కనిపించేవిధంగా యు ఆకారంలో బెంచీలను ఏర్పాటుచేసినట్టు హెచ్‌ఎం మధుసూదనరావు అన్నారు.



రాజోలు, జూలై26(ఆంధ్రజ్యోతి): రాజోలులో మండల ప్రజాపరిషత్ కోఆపరేటివ్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కె.ఏసుబాబు తరగతుల్లో వెనుక కూర్చొని అల్లరి చేసే విద్యార్థులు లేకుండా ఇటీవల సిటింగ్ అరెంజ్‌మెంట్ చేశారు. ఈ విధంగా చేయడం వల్ల ఉపాధ్యాయుడి దృష్టి అందరి విద్యార్థులపై ఉంటుందని ఆయన తెలిపారు. క్లాస్‌రూములో బెంచి వెనుక బెంచి ఉండడం వల్ల పాఠం చెప్పే ఉపాధ్యాయుల దృష్టి కూడా వారిపై తక్కువ ఉంటుందని, దీనికి చెక్ పెడుతూ యు ఆకారంలో బెంచీలు ఏర్పాటు చేసి వినూత్న ప్రయోగం చేశామని, ఇప్పటికే ఈ స్కూల్ మోడల్ స్కూల్‌గా ఉందన్నారు.

హరిహర వీరమల్లు.. నేడు విద్యార్థులకు ఫ్రీ షో

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల ప్రత్యేక ఏర్పాటు

రాజానగరం,జూలై26(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాను నియోజకవర్గంలో మూడు మండల కేంద్రాల్లోని థియేటర్లలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత ప్రదర్శన ఏర్పాటుచేసినట్టు జనసేన పార్టీ మండల కన్వీనర్ వేగిశెట్టి రాజు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది, పది తరగతులు చదువుతున్న విద్యార్థులతోపాటు ఇంటర్, డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థుల కోసం స్పెషల్ షో ఏర్పాటుచేశామన్నారు. రాజానగరంలోని ఫార్చ్యూన్ థియేటర్‌లోనూ, సీతానగరంలో గీతా థియేటర్‌లో, కోరుకొండలో రామకృష్ణ థియేటర్‌లోనూ ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.



పొల్లూరు జలపాతం వద్ద పర్యాటకుల సందడి

మోతుగూడెం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని పొల్లూరు జలపాతం వద్ద శనివారం పర్యాటకులు సందడి చేశారు. వారాంతం కావడంతో అధికసంఖ్యలో విచ్చేశారు. మంత్రి నారా లోకేశ్ ఓఎస్డీ ఆకుల వెంకట రమణ తన స్నేహితులతో కలిసి పొల్లూరు జలపాతాన్ని సందర్శించారు. గతంలో ఆయన ఇక్కడ చింతూరు ఐటీడీఏ పీవోగా చేశారు. వారాంతపు సెలవులు కావడంతో మోతుగూడెం పరిసర ప్రాంతాలన్నింటినీ సందర్శించారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్‌రాయి తన కుటుంబ సభ్యులతో జలపాతాన్ని సందర్శించారు. జలపాతాల్లో ఆటపాటలు ఆడి సరదాగా గడిపారు.



అఖండ 2 షూటింగ్ స్పాట్‌లో..

మోతుగూడెం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెంలోని పొల్లూరు జలపాతం పిక్నిక్ స్పాట్ వద్ద అఖండ-2 సినిమా షూటింగ్ శనివారం జరిగింది. మోతుగూడెం పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే ఆరురోజులుగా చిత్రీకరణ జరుగుతోంది. వారం రోజులపాటు సాగే ఈ షెడ్యూల్లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నామని డైరెక్టర్ బోయపాటి శ్రీను తెలిపారు. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలయికలో వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాన్ని సొంతం చేసుకోగా, ఈ ఇద్దరు నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు కట్టారు. ఈ చిత్రం విజయవంతమైన అఖండకి సీక్వెల్‌గా అఖండ 2 తాండవం పేరుతో రూపొందుతోంది. రామ్ ఆచంట.. గోపి ఆచంట నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు.



కలెక్టర్ షాన్‌మోహన్‌కు చెక్కు అందజేస్తున్న శ్రీప్రకాష్ డైరెక్టర్ విజయ్‌ప్రకాష్

ఆర్మీ ర్యాలీకి 'శ్రీప్రకాష్' రూ.2లక్షలు విరాళం

కలెక్టరేట్(కాకినాడ), జూలై 26(ఆంధ్రజ్యోతి): వచ్చేనెలలో కాకినాడజిల్లా క్రీడా మైదానంలో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, మహిళల హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణకు శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తరఫున డైరెక్టర్ విజయ్‌ప్రకాష్ రూ.2లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ చెక్కును శనివారం కాకినాడజిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు ఆయన అందజేశారు. ఈనేపథ్యంలో శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్‌ను కలెక్టర్ అభినందించారు.

హేచరీస్ ఓనర్స్ రూ.6లక్షల విరాళం

కలెక్టరేట్(కాకినాడ), జూలై 26 (ఆంధ్రజ్యోతి): వచ్చేనెలలో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు హేచరీస్ ఓనర్స్ రూ.6లక్షలు విరాళం కింద శనివారం జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు అందజేశారు. ఈనేపథ్యంలో హేచ రీస్ ఓనర్స్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభి నందనలు తెలిపారు. కాకినాడజిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి విరాళం ఇవ్వడం సంతోషమన్నారు.

ఐసీపీలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

జేఎన్టీయూకే, జూలై 26(ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ, బీటీహెచ్ స్వీడన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కొలాబొరేటివ్ ప్రోగ్రామ్ (ఐసీపీ)లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్‌ను వర్శిటీలోని సెనేట్ హాల్లో నిర్వహించారు. మొదటిగా బీటీహెచ్ స్వీడన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.గురుదత్ విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తిచేశారు. బీటెక్ సీఎస్ఈ, ఏఐఎంఎల్, ఈసీఈ, ఈఈఈ కోర్సులలో ప్రవేశాలకుగానూ 70మంది హాజరుకాగా సీఎస్ఈ, ఏఐఎంఎల్‌లో 28 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు పీఆర్వో ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. కౌన్సెలింగ్‌లో రెక్టార్ వీవీ సుబ్బారావు, డైరెక్టర్లు రాము, స్వర్ణకుమారి, ప్రిన్సిపాల్ మోహన్‌రావు పాల్గొన్నారు.

భక్తవత్సల గోవింద.. గోవిందా

- వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు
- స్వామివారి ఆదాయం రూ.60.51లక్షలు

ఆత్రేయపురం, జూలై 26(ఆంధ్రజ్యోతి):కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మి హోమం, బాలభోగం కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు చిరుజల్లులను లెక్కచేయకుండా స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులాభారాలు, కానుకలు సమర్పించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవలద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.60,51,996లు లభించినట్టు ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

కిక్కిరిసిన శృంగారవల్లభస్వామి ఆలయం

పెద్దాపురం : మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారుజామునే బారులు తీరారు. సుమారు 8వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రూ.1,88,861 ఆదాయం సమకూరినట్లు ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో శృంగారవల్లభస్వామి





వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి, తిరువీధులలో ప్రదక్షణలు నిర్వహిస్తున్న భక్తులు

శివభక్తులకు మార్గదర్శిగా యాత్రాదర్శిని పుస్తకం

- ద్రాక్షారామం 108 పాద శివలింగాల యాత్రాదర్శిని పుస్తకం ఆవిష్కరణ



యాత్రాదర్శిని పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బాదం బాలకృష్ణ, సాంబశివరావు

సర్పవరం జంక్షన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడరూరల్ రమణయ్యపేట శ్రీపీఠంలో శనివారం పుస్తక ప్రచురణకర్తలు డాక్టర్ గరికిపర్తి నమశ్శివాయ నాగమణి దంపతుల ఆధ్వర్యంలో మంగవతి రచించిన ద్రాక్షారామం 108 పాద శివలింగాల యాత్రాదర్శిని పుస్తకాన్ని శివభక్తులు కాళ్ల సాంబశివరావు, లయన్స్‌క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాత్రాదర్శిని పుస్తకం శివభక్తులకు మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. పరిసరాల్లో ఉన్న శివాలయాల వివరాలు, వాటి ప్రాధాన్యం తెలుసు కోవడంద్వారా సులువుగా దర్శనం, పూజలు చేసుకొందుకు యాత్రదర్శిని పుస్తకం భక్తులకు ఉపయోగపడుతుందన్నారు. నాలుగేళ్లలో 108 శివలింగాలను దర్శించుకుని యాత్రాదర్శిని పుస్తకాన్ని రచించినట్లు రచయిత సాంబశివరావు తెలిపారు. సత్కళావాహిని సభ్యురాలు కుంచి లక్ష్మి ఆధ్వర్యంలో పుస్తక ప్రచురణకర్తలు ఓం నమశ్శివాయనాగమణి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జంగం సంఘం నాయకులు నాగేశ్వరరావు, నాగమణి, మిగడరామం, బీవీఎల్ దాస్, కుంజికా లక్ష్మి, కూచి రామం, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ దూరవిద్యలో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

కాకినాడరూరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఏయూ ఓపెన్, డిస్టెన్స్ లెర్నింగ్, ఆన్‌లైన్ మోడ్ విధానంలో 2025-26 విద్యాసంవత్సరానికిగానూ ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైనట్లు కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు తెలిపారు. ఏయూ దూరవిద్యలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకోసం స్టడీ సెంటర్లో సంప్రదించాలని, ఇతర వివరాలకు 9848405370లో సంప్రదించాలని ఏయూ స్టడీసెంటర్ సమన్వయకర్త కె.నాగేశ్వరరావు తెలిపారు.

ఎర్రకోట వేడుకలకు గోకివాడ సర్పంచ్

- రాష్ట్రంలో పది గ్రామాల సర్పంచ్‌లకు అవకాశం



పిఠాపురం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోటవద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రత్యేక అతిథిగా పాల్గొనేందుకుగానూ పిఠాపురం మండలం గోకివాడ సర్పంచ్ కీర్తి హరనాథబాబు ఎంపికయ్యారు. సతీసమేతంగా ఈ యన అక్కడ జరిగే వేడుకల్లో రాష్ట్రం తరఫున ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. ఈ మేరకు పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు వీ ఆర్ కృష్ణతేజ నుంచి సమాచారం అందింది. ఈ వేడుకలకు హాజరయ్యేందుకుగానూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పది జిల్లాల నుంచి పది మంది సర్పంచ్‌లను రాష్ట్రప్రభుత్వం ఎంపికచేసింది. ఇందులో కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలు నుంచి హరనాథబాబుకే అవకాశం దక్కింది. గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషికిగానూ హరనాథబాబుకు ఈ అవకాశం లభించిందని అధికారులు తెలిపారు.



సముద్రం వైపు ఉరకలు వేస్తున్న గోదావరి ప్రవాహం

ఉధృతంగా గోదావరి

- 4,36,321 క్యూసెక్కులు సముద్రంలోకి

ధవళేశ్వరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): సీజన్లో గోదావరికి మరోసారి ఒక మోస్తరు వరద ప్రవాహం తరలి వస్తోంది. ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి, శబరి ఉధృతంగా ప్రవహిస్తూ గోదావరిలో కలుస్తూ ఉండటంతో ధవళేశ్వరంవద్ద నీటి ఉధృతి పెరుగుతోంది. దీంతో కాటన్ బ్యారేజ్ 175 గేట్లను ఒక మీటరు మేర పైకి ఎత్తి 4,36,321క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఆదివారం నాటికి మరో లక్ష క్యూసెక్కులకుపైగా ప్రవాహం పెరిగి 5లక్షల క్యూసెక్కులు దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో ఎగువ ప్రాంతాల్లో వరద ఉధృతి నెమ్మదించింది. భద్రాచలం వద్ద 24 గంటల వ్యవధిలో 10 అడుగుల మేర పెరిగిన నీటిమట్టం శనివారం సాయంత్రానికి 35.30అడుగులకు చేరుకుంది. వ్యవసాయ అవసరాల కోసం కాటన్‌బ్యారేజ్ నుంచి 3 డెల్టాలకు 7700క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

ఏమిటి.. ఎందుకు.. ఎలా?

- పుష్కరాలకు.. ఏం చేద్దాం?
- రైల్వేస్టేషన్‌ని పరిశీలించిన పీసీసీఎం రమేశ్

రాజమహేంద్రవరం, జూలై26(ఆంధ్రజ్యోతి):రాజమండ్రి రైల్వేస్టేషన్‌ని ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎన్.రమేశ్ శనివారం పరిశీలించారు. స్టేషన్‌లోని ప్లాట్‌ఫాంలు, ప్రాంగణం, గూడ్స్‌షెడ్, తూర్పువైపున మూతబడిన రైల్వే స్కూలు తదితర ప్రదేశాల్లో కలియ తిరిగారు. రానున్న గోదావరి పుష్కరాలకు చేయాల్సిన ఏర్పాట్లపై ప్రధానంగా దృష్టి సారించారు. గత పుష్కరాలకు రోజుకు రాజమండ్రి రైల్వేస్టేషను గుండా రోజుకు 50వేల మంది వరకూ ప్రయాణించారు. ఇప్పుడు ఈసంఖ్య రెండింతలు కావచ్చనే అంచనాలు ఉన్నాయి. దీంతో రైల్వేస్టేషను, బయట ఖాళీ ప్రదేశాలను ఏవిధంగా వినియోగించుకోవాలనే అంశాన్నే ప్రధానంగా తీసుకున్నారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. పుష్కరాలకు అవసరాలు, మౌలిక సదుపాయాలు, ప్రయాణాల అంచనా, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ప్రవేశ నిర్గమ ద్వారాలు, ప్రయాణికుల హోల్డింగ్ ఏరియాలు, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు ఎక్కడ, ఎలా చేయాలని చర్చించారు. అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాలు, గదులపై ఆరా తీశారు. అక్కడి నుంచే దక్షిణమధ్య రైల్వే జీఎంతో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో మాట్లాడారు. విభాగాలవారీగా సమీక్షించారు. స్థానిక అధికారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బయలుదేరి కాకినాడ వెళ్లారు. పీసీసీఎం వెంట ఎస్ఎంఆర్ రంగనాథ్, ఆర్పీఎఫ్ పోస్ట్ కమాండర్ రాజు, సీసీఐ కళ్యాణ్, డివిజనల్ అధికారులు ఉన్నారు.



రైల్వేస్టేషన్‌ని పరిశీలిస్తున్న పీసీసీఎం రమేశ్



మూతబడిన రైల్వే స్కూల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పీసీసీఎం

అంతర్వేదిలో నీలకంఠేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.3.50 కోట్లు

అంతర్వేది, జూలై 26(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పుణ్యక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతీ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం అత్యంత పురాతన ఆలయంగా ప్రసిద్ధి చెందింది. క్షేత్ర పాలకుడిగా తొలి దర్శనం అందుకుంటున్న స్వామివారి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ఈ ఆలయ పునఃనిర్మాణం, ముఖ మండపం, నూతన ధ్వజస్తంభం ఏర్పాటు, ప్రహరీ పునఃనిర్మాణం నిమిత్తం రూ.3.50 కోట్లు దేవదాయశాఖ కామన్ గుడ్‌ఫండ్ నుంచి కమిషనర్ ఉత్తర్వుల మేరకు మంజూరు చేశారని ఇన్‌చార్జి ఈవో వరప్రసాద్ తెలిపారు. మ్యాచింగ్ కంట్రిబ్యూషన్‌గా రూ.కోటి 16లక్షల 67వేలు భక్తుల నుంచి నెల రోజుల్లోపు సేకరిస్తే మిగిలిన రూ.2కోట్ల 33లక్షల 33వేలు నిధులు విడుదల చేస్తారని ఈవో తెలిపారు. భక్తులెవరైనా ముందుకు వచ్చి ఆలయ పునఃనిర్మాణంలో దాతలుగా భాగస్వాములైతే పునఃనిర్మాణ పనులు మరింత వేగవంతంగా జరుగుతాయని పేర్కొన్నారు.

పంపా ఆయకట్టుకు నీరు విడుదల

అన్నవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పంపా రిజర్వాయర్ నుంచి శనివారం ఖరీఫ్ పంటకు ఆకుమడులు వేసుకునేందుకు నీటిని టీడీపీ నాయకుడు యనమల రాజేష్ గంగమ్మతల్లికి పూజలు నిర్వహించి విడుదల చేశారు. ప్రస్తుతం 94 అడుగుల నీటిమట్టం రిజర్వాయర్‌లో ఉండగా ఆకుమడుల కోసం రోజుకు 40 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నామని, రైతుల అవసరాలకు అనుగుణంగా దీనిని 100 క్యూసెక్కులకు పెంచుతామని ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు పేర్కొన్నారు.



నీరు విడుదల చేస్తున్న యనమల రాజేష్

జయ..జయ సత్యదేవా

వేడుకగా స్వామివారి ఆవిర్భావ దినోత్సవం
పండితులకు ఘనంగా సత్కారం



సత్యదేవుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, పండితులను సత్కరిస్తున్న చైర్మన్ రోహిత్

అన్నవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జయ.. జయ సత్యదేవా నామస్మరణతో రత్నగిరి ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వామివారి 135వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఆలయంలో విశేష కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున 2 గంటలకు స్వామి,అమ్మవార్లను సుప్రభాతసేవతో మేల్కొలిపి అభ్యంగనస్నానమాచరింపచేశారు. అనంతరం మూలవరులను పంచామృతాలతో అభిషేకించారు. నవగ్రహమూల మంత్రములు, జపములు, పారాయణలు అనంతరం చతుర్వేద పండితులు మహదాశీర్వచనాలు అందజేయగా అనివేటి మండపంలో హోమ పూర్ణాహుతి గావించారు. కార్యక్రమంలో చైర్మన్ ఐవీ రోహిత్, ఈవో వీర్ల సుబ్బారావు పాల్గొన్నారు. వారు పండితులను ఘనంగా సత్కరించారు. ఆరుగురు పండితులతో పాటుగా 12మంది రిటైర్డ్ వైదిక సిబ్బందిని పంచె, కండువా, నగదు పారితోషకం ఇచ్చి సన్మానించారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో, చైర్మన్ పర్యవేక్షణలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. వర్షం కారణంగా స్వామివారి వెండిరథసేవను నిలుపుదల చేసి ఆలయంలో పల్లకీలో ప్రాకారసేవ నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సత్యదేవా జూనియర్ కళాశాలలో సత్యదేవుడి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వామివారి విశిష్టతను విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఘంటశాల వెంకట్ తెలిపారు.

మంత్రి అచ్చెన్న పూజలు

శనివారం సత్యదేవుడి సన్నిధిలో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్ ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందించగా చైర్మన్ స్వామివారి ప్రసాదం అందజేశారు.



ఆలయంలో మంత్రి అచ్చెన్న

మద్యం కేసులో నిందితులు ఎంత పెద్దవారైనా
చట్టం వదిలిపెట్టదు

ప్రతిపక్ష హోదా కూడా లభించని నాయకుడా విమర్శించేది : మంత్రి జనార్ధనరెడ్డి



గోపాలపురంలో మాట్లాడుతున్న మంత్రి

రావులపాలెం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మద్యం కేసులో మిథున్‌రెడ్డిని అరెస్టు చేస్తే వైసీపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారు. మద్యం కేసులో నిందితులు ఎంత పెద్దవారైనా చట్టం వదిలిపెట్టదు. చట్టం అందరికీ సమానమేనని ఆర్అండ్‌బీ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామంత్రి బీసీ జనార్దనరెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. రూ.4వేల కోట్ల మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నాయకులు జైలులో మగ్గుతున్నారన్నారు. మద్యం కేసులో సిట్ దర్యాప్తు జరుగుతున్న కారణంగా ఎక్కువ మాట్లాడదలుచుకోలేదన్నారు. దేశ చరిత్రలోనే ప్రతిపక్ష హోదా కూడా లభించని నాయకుడికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులపై విచారణ జరిపించి వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వైసీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతామంటున్నారని, గత ఐదేళ్ల పాలనలో వారు చేసిన అరాచకాలు, అక్రమాలను ప్రజల కు చెప్పుకోవడానికా అని ప్రశ్నించారు. ప్రజలు ఛీ కొట్టినా ఇంకా తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలతో వైసీపీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వైసీపీ పాలనలో ఇసుక దోపిడీ చేసి ఆ సొమ్మును తాడేపల్లి ప్యాలస్‌కు తరలించలేదా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఒక్క గోపాలపురంలోనే రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పరదాల చాటున దాక్కుని తాడేపల్లి ప్యాలస్‌లో కూర్చుని బటన్లు నొక్కే పాలన కాదని, నిరంతరం ప్రజాసమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధికి సంక్షేమానికి బాటలు వేస్తూ సుపరిపాలన అందించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, బీజేపీ నాయకులు అయినవిల్లి సత్తిబాబుగౌడ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మరణిస్తున్నానని మెసేజ్!

గోదావరిలో యువకుడి ఆచూకీ కోసం గాలింపు



ఏటిగట్టు వద్ద పోలీసు, రెవెన్యూ, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది



గోదావరిలో గాలింపు దృశ్యం

కె.గంగవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం భీమక్రోసుపాలెనికి చెందిన కలిదిండి చంద్రశేఖర్(27) శుక్రవారం చనిపోతున్నానని... సుందరపల్లి వద్ద తన మోటార్‌సైకిల్, ఫోన్ వదిలి వెళ్లిపోతున్నానని తన మిత్రులకు మెసేజ్ పెట్టి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి చంద్రశేఖర్ కనిపించలేదు. గోదావరిలో దూకి ఉంటాడని శనివారం ఉదయం నుంచి పామర్రు ఎస్ఐ ఎస్‌కె జానీబాషా, తహశీల్దార్ శ్రీరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చేపట్టారు. రాత్రి వరకూ గాలింపు జరిగినా ఆచూకీ లభ్యం కాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మూగజీవాల అక్రమ తరలింపు అడ్డగింత

గోశాలకు 20 ఆవులు, 36 దూడలు
పోలీసుల అదుపులో డ్రైవర్

రాజానగరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురం నుంచి హనుమాన్ జంక్షన్‌కు ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని మార్గమధ్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు ఎస్ఐ నాగార్జున సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై జీఎస్ఎల్ జనరల్ ఆసుపత్రి సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో పోలీసులను చూసిన పశువుల తరలిస్తున్న వ్యాన్ డ్రైవర్ పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుకుని వ్యాన్ పరిశీలించారు. వాహనంలో 20 ఆవులు, 36 ఆవు దూడలను ఏవిధమైన బిల్లులు లేకుండా తరలిస్తున్నట్టు గుర్తించారు. డాక్టర్ సర్టిఫికెట్లు గానీ, తగు జాగ్రత్తలు గానీ పాటించలేదన్నారు. పశువులను పార్వతీపురం నుంచి హనుమాన్ జంక్షన్‌కు తరలిస్తున్నట్టుగా డ్రైవర్ చెప్పాడన్నారు. పట్టుబడిన పశువులను గోశాలకు తరలించారు. వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఫేస్‌బుక్ పరిచయం... రూ.14.95 లక్షలు మాయం..

ధనవంతుడిని చేస్తానని మోసం చేసిన యువతి
పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

రాజానగరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ధనవంతుడిని చేస్తానని ఓ అమ్మాయి పలికిన మాయమాటల వలపుల వలలో చిక్కుకుని వ్యక్తి నిలువునా మోసపోయాడు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం శ్రీకృష్ణపట్నం గ్రామానికి చెందిన కొల్లం బాబుకు ఓ అమ్మాయి ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైంది. ఆమెతో వాట్సాప్‌లో చాటింగ్ చేయడం ప్రారంభించాడు. బాబును ధనవంతుడిని చేస్తానని ఆశచూపింది. ఆ తర్వాత ఆమె కొన్ని బ్యాంకు ఖాతాల నెంబర్లు ఇచ్చి సొమ్మును వాటికి ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేయమని చెప్పింది. ఈ విధంగా తొలుత రూ.50 వేలు ఫోన్ పే ద్వారా ఆమెకు పంపిన బాబు. దఫదఫాలుగా రూ.14,95,135ను ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేశాడు. బాబు సొమ్మును ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేసిన వెంటనే ట్రేడింగ్ ఖాతాలో బాధితుడికి డాలర్ల రూపంలో 5903.57 క్రెడిట్ అయినట్టు చూపించేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ సొమ్మును విత్‌డ్రా చేసి తన ఖాతాకు వేయమని తిరిగి బాబు అడగ్గా తన ఎకౌంట్ ఫ్రీజ్ అయ్యిందని, మరో రూ.20 లక్షలు చెల్లించమని చెప్పిన ఆమె ఆ తర్వాత ఆ వ్యక్తి నెంబరు బ్లాక్ చేసింది. దీంతో తనను నమ్మించి మోసం చేసినట్టుగా గుర్తించిన బాబు తనకు న్యాయం చేయాలంటూ రాజానగరం పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నాగార్జున తెలిపారు.

ఏపీ శాసన గిరిజన సంక్షేమ కమిటీ చైర్మన్‌గా రంప ఎమ్మెల్యే శిరీష

12మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసిన స్పీకర్ అయ్యన్న



ఎమ్మెల్యే శిరీషదేవి

రంపచోడవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఏపీ శాసనసభ-శాసన మండలిలకు సంబంధించి సంయుక్త గిరిజన సంక్షేమ కమిటీ చైర్మన్‌గా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి నియమితులయ్యారు. ఈ మేరకు శాసనసభ స్పీకర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర శాసన సంబంధ వ్యవహారాల్లో భాగంగా పలు రంగాలకు సంబంధించి సంయుక్త కమిటీలను నియమించడం పరిపాటి. రంపచోడవరం నియోజకవర్గం నుంచి తొలిసారి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవికి చైర్మన్‌గా శాసనసభ స్పీకర్ అవకాశం కల్పించారు. ఆమెతో పాటు గిరిజన ఎమ్మెల్యేలు, మరో ముగ్గురు ఎమ్మెల్సీలు సభ్యులుగా నియమితులయ్యారు. రంపచోడవరం నియోజకవర్గం నుంచి శిరీషతోపాటు వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌ను కూడా ఈ కమిటీలో సభ్యుడిగా నియమించారు. ఇంచు మించు 2 దశాబ్దాల అనంతరం రంపచోడవరం నియోజకవర్గానికి ఎస్టీ కమిటీ చైర్మన్‌గా అవకాశం దక్కింది. గతంలో శీతంశెట్టి వెంకటేశ్వరరావుకు కూడా టీడీపీ ప్రభుత్వం ఎస్టీ కమిటీ చైర్మన్‌గా అవకాశాన్ని ఇచ్చింది. ఆయన తర్వాత మళ్లీ ఇప్పుడు ఈ అవకాశం శిరీషకు దక్కింది. ఈ శాసనసభా కమిటీ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై పరిశీలన, ఇతర రాష్ట్రాల్లో అమలయ్యే గిరిజన సంక్షేమ కార్యక్రమాలపరిశీలన సాగించి ప్రభుత్వానికి నివేదికలను ఇస్తుంది. శిరీష నియామకం పట్ల రంప మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూ రమేష్ హర్షం వ్యక్తం చేశారు.

అల్లూరి కలెక్టర్‌కు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసు

గిరిజన చట్టాల అమలులో అధికారుల నిర్లక్ష్యం
మెటల్ క్వారీపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఫిర్యాదుతో సంజాయిషీ కోరిన కమిషన్

రంపచోడవరం, జూలై 26(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం మన్యంలో గిరిజన చట్టాల అమలులో రంపచోడవరంలోని ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుపై జాతీయ ఎస్టీ కమిషన్ అల్లూరి జిల్లా కలెక్టర్‌కు నోటీసు జారీ చేసింది. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటన ప్రకారం పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. రంపచోడవరం మండలం నరసాపురంలో నడుస్తున్న మెటల్ క్వారీ చట్ట విరుద్ధమని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి, రంపచోడవరం సబ్ కలెక్టర్‌కు అనేక ఫిర్యాదులు చేశామని, ప్రాజెక్టు అధికారి స్పందిస్తూ సబ్ కలెక్టర్‌కు తగు ఆదేశాలను ఇచ్చామని చెప్పారని, అయినా చర్యలు లేకపోవడంతో తాము జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. తమ ఫిర్యాదును స్వీకరించిన కమిషన్ అల్లూరి జిల్లా కలెక్టర్ నుంచి సంజాయిషీ కోరుతూ నోటీసు జారీ చేసిందన్నారు. ఇకపై అధికారులు చట్టాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రతి అంశాన్నీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

ఏజెన్సీలో పర్యాటక ప్రాంతాల మూసివేత

అధిక వర్షాల కారణంగా నిర్ణయం : ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



మాట్లాడుతున్న పీవో

రంపచోడవరం/మారేడుమిల్లి, జూలై 26 (ఆంధ్ర జ్యోతి): అధిక వర్షాల కారణంగా ఏజెన్సీలోని పలు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. అన్ని పర్యాటక ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వారంతపు సెలవులు కావడంతో ఈ ప్రాంతానికి పర్యాటకులు అధికంగా వచ్చే అవకాశం ఉండడంతో పలు జలపాతాలు తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు తెలిపారు. మారేడుమిల్లి మండలంలోని గుడిసె, చావడికోట, జలతరంగణి, అమృతధార, దుంపవలస, వలస జలపాతాలను మూసివేశామన్నారు. ఆయా జలపాతాల వద్ద రెవెన్యూ, పోలీస్ అధికారులు నిఘా ఉంచి పర్యాటకులకు ఎవరూ అటు వైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సింహాచలం ఆదేశించారు.

అల్లవరంలో హడలు!

కొబ్బరి రాశుల్లో ఐదు అడుగుల భారీ తాచుపాము



అల్లవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం కొబ్బరి తోటలో శనివారం 5 అడుగుల తెల్ల తాచుపాము హడలెత్తించింది. కొబ్బరికాయలు ఒలుస్తుండగా కార్మికులు తాచుపామును చూసి భయాందోళనకు గురయ్యారు. స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మకు సమాచారం అందించారు. వర్మ పామును బంధించి సురక్షిత ప్రాంతంలో వదిలిపెట్టాడు. కొబ్బరికాయల రాశుల్లో ఎలుకలు, కప్పలను తినడానికి పాములు వస్తాయని వర్మ తెలిపాడు.

దళితుడిపై దాడి కేసులో మరో ఇద్దరి అరెస్టు

అమలాపురం డీఎస్పీ

అమలాపురం టౌన్, జూలై 26(ఆంధ్రజ్యోతి): దళితుడిపై అమానుషంగా దాడి చేసిన కేసులో మరో ఇద్దరు నిందితులను శనివారం అరెస్టు చేసినట్టు అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని ఆయన తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వెలువలపల్లి గ్రామానికి చెందిన దోనిపాటి మహేశ్వరరావు అలియాస్ మహేష్ రావులపాలెం శ్రీశాంతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. దళితుడైన మహేశ్వరరావుపై ఈనెల 19న పలు పర్యాయాలు అమానుషంగా దాడి చేశారు. ఈ కేసుకు సంబంధించి అమలాపురం అశోక్‌నగర్‌కు చెందిన మల్లాడి సుదర్శన్, అల్లవరం మండలం కోడూరుపాడుకు చెందిన తోట నాగవెంకటసత్యనారాయణ అలియాస్ సతీష్‌ను అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో గృహాల వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుంచి మోటారు సైకిళ్లు, కీలకమైన ఆధారాలు ఉన్న మూడు సెల్‌ఫోన్లను, ఫిర్యాదు వద్ద నుంచి బలవంతంగా లాకున్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని కోర్టులో హాజరుపరచనున్నట్టు డీఎస్పీ తెలిపారు.


రామవరంలో పేకాడుతున్న 27 మంది అరెస్టు

రూ.86 వేల నగదు, 6 కార్లు, 18 మోటారు సైకిళ్లు స్వాధీనం

అనపర్తి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరంలో శనివారం రాత్రి ప్రత్యేక పోలీసుల ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై దాడులు చేసి 27 మందిని అరెస్టు చేశారు. శ్రీను నాయక్ వివరాల ప్రకారం.. తమకు వచ్చిన సమాచారం మేరకు రామవరం-రాయవరం రోడ్డులో దాడులు నిర్వహించి పేకాడుతున్న 27మందిని అరెస్టు చేశామన్నారు. వారి నుంచి రూ.86,960 నగదు, 18 మోటారుసైకిళ్లు, 6 కార్లు స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుచనున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ పార్టీ పోలీసులతో బాటు, సీఐ సుమంత్, ఏఎస్ఐ దుర్గాప్రసాద్, ట్రైనీ ఎస్ఐ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడలో మత్స్యకారుల ఆందోళన

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని బైఠాయింపు



ఆందోళన చేస్తున్న మత్స్యకార మహిళలు

కాకినాడ క్రైం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పటవల వద్ద శుక్రవారం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మహిళలు, ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జీజీహెచ్ మార్చురీ తరలించగా శనివారం వార్పు రోడ్డులో జగన్నాధపురం వంతెన వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన మత్స్యకారుల కుటుంబీకులు ఆందోళన బాట పట్టారు. జగన్నాధపురం కొత్తవంతెన, పాత వంతెనలపై మృతుల కుటుంబీకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ట్రావెల్స్ యాజమాన్యం ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు 15 వందల మంది మత్స్యకారులు ఆందోళన పాల్గొన్నారు. మత్స్యకార పెద్దలు, ట్రావెల్స్ యాజమాన్యంతో జరిగిన చర్చల నేపథ్యంలో మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం తరలించి అంతిమసంస్కారాలు శనివారం నిర్వహించారు.

భారీ వాహనాలకు బ్రేక్!

దిండి-చించినాడ వంతెనపై ప్రయాణికులకు ఇబ్బందులు

మలికిపురం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): దిండి-చించినాడ వంతెనపై భారీ వాహనాలను నిలుపుదల చేయడంతో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజోలు దీవిలో అత్యధిక శాతం విద్యార్థులు పశ్చిమగోదావరి జిల్లాలోనే విద్యను అభ్యసిస్తున్నారు. వీరందరికీ దిండి వంతెనపై భారీ వాహనాల రాకపోకల నిషేధం ఇబ్బందిగా మారింది. బస్సులపై దిండి వంతెన వరకు వెళ్లి అక్కడి నుంచి ఆటోపై ప్రయాణాలు చేస్తున్నారు. హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తమ లగేజీతో దిండి వంతెన నుంచి అవతలకు వెళ్లి బస్సులు ఎక్కుతున్నారు. ఇరువైపులా భారీ వాహనాలు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటుచేశారు. పోలీసు సిబ్బంది గస్తీ కాస్తున్నారు. దిండి వంతెన మరమ్మతులకు ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మరమ్మతులు వెంటనే చేపట్టాలని వారు కోరుతున్నారు.



దిండి వంతెన వద్ద ఆగిపోయిన స్కూల్ బస్సులు

గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం



యానాం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): యానాం గౌతమి గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. శనివారం సాయంత్రం గోదావరి ఒడ్డున ఉన్న నావల పక్క న మృతదేహాన్ని గుర్తించారు. వయస్సు 30 ఏళ్ల ఉంటుందని, మృతదేహంపై పచ్చరంగు టీషర్టు, నిక్కరు ఉన్నాయి. యూనియన్ బ్యాంక్ ఏటీఎం కార్డు గుర్తించారు. మృతదేహాన్ని పోలీసులు యానాం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసినవారు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

రామవరంలో చోరీ



చిందరవందరగా ఉన్న ఇంట్లోని వస్తువులు

జగ్గంపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరంలో మేక వీరబాబు ఇంట్లో చోరీ జరిగింది. కుటుంబంతో కలిసి శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలకొట్టి రూ.89వేల నగదు, 80తులాల వెండి, బంగారం చెవిదిద్దులు చోరీకి గురైనట్టు మేక వీరబాబు జగ్గంపేట పోలీసుకు ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు.

వ్యభిచార గృహంపై దాడి

జగ్గంపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జగ్గంపేట శ్రీరామ్‌నగర్‌లో ఓ ఇంట్లో రహస్యంగా నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై పోలీసులు శనివారం దాడి చేశారు. మహిళతోపాటు గృహాన్ని నడుపుతున్న యజమాని కాంతమ్మ, ఇద్దరు విటులను పోలీసులు అరెస్ట్ చేసినట్టు సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. విటులు, కాంతమ్మపై కేసు నమోదు చేశారు. వ్యభిచారం చేస్తున్న మహిళను ఐసీడీఎస్ సిబ్బందికి అప్పగించారు. వారు ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించి బంధువులకు అప్పగించారు.

విద్యుత్ షాక్‌తో రెండు తాడిపెద్దులు మృతి

తునిరూరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మార్కెట్ యార్డులో శనివారం విద్యుత్ తీగ తెగిపడడంతో రెండు తాడిపెద్దులు అక్కడికక్కడే మృతిచెందాయి. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన వ్యాపారులు, కొనుగోలుదారులు భయంతో పరుగులు తీశారు. విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేయగా సరఫరాను నిలుపుదల చేయించారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు.



తునిలో మృతిచెందిన తాడిపెద్ది

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య స్వామి

దివాన్‌చెరువు, జూలై 26(ఆంధ్రజ్యోతి): కాలానుగుణంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే విధంగా అధ్యాపకులు, విద్యార్థులు అప్‌డేటెడ్‌గా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి అన్నారు. వర్శిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలోని ఈఐఈ ఆధ్వర్యంలో సెన్సార్, ఇన్స్ట్రుమెంటేషన్ డిజైన్‌లో కృత్రిమ మేధ, మిషన్‌లెర్నింగ్ పాత్ర అనే అంశంపై శనివారం ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ మాట్లాడారు. వరంగల్ ఎన్ఐటి జీవ సాంకేతిక విజ్ఞానం అధ్యాపకుడు పి.శ్యామ్ రీసోర్స్‌పర్సన్‌గా హాజరై మాట్లాడుతూ వైద్య, వ్యవసాయ రంగాలలో కృత్రిమ మేధను, మిషన్ లెర్నింగ్‌లను ఏవిధంగా ఉపయోగిస్తారో వివరించారు. కార్యక్రమంలో ఓఎన్‌జీసీ ఇన్‌స్ట్రుమెంటేషన్ జనరల్ మేనేజర్ జి.శ్రీనివాస్, డి.కిషోర్, జె.హనుమంతు, డి.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మ్యాథ్స్ సెమినార్

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో శనివారం మ్యాథ్స్ విభాగం ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. న్యూరాన్ వ్యవస్థ - అనిశ్చితి అనే అంశంపై జరిగిన ఈ సెమినార్‌లో యూనివర్శిటీ ఆఫ్ చికాగోలో బీఎస్ సెకండ్ ఇయర్ చేస్తున్న జాగారపు అక్షజ్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. తుదిస్థితి అనిశ్చితి న్యూరాన్ వ్యవస్థల స్వాభావిక లక్షణంగా ఎలా ఉద్భవిస్తుందో తెలిపారు. ప్రిన్సిపాల్ రామచంద్రరావు మాట్లాడారు. మ్యాథ్స్ విభాగాధిపతి జీ.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డీవీఎస్ఎస్ మూర్తి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయర్ వీరరాఘవమ్మ, మ్యాథ్స్ అధ్యాపకులు, పలువురు హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

కార్గిల్ దివస్

భారత సైన్యం కార్గిల్ యుద్ధంలో సాధించిన విజయానికి గుర్తుగా శనివారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కార్గిల్ దివస్‌ను దేశభక్తి భావనతో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి యువకుడిలోనూ దేశభక్తి నిండి ఉండాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి, ఎన్‌సీసీ అధికారి ఈసుబ్ భాషా, సహాయ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, కె.అనూష, ఎన్ఎస్ఎస్ అధికారులు, కేడెట్లు, వలంటీర్లు, యూత్ రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

పార్కు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

రాజమహేంద్రవరం సిటీ,జూలై 26(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం 43, 44 డివిజన్ల సరిహద్దు ప్రాంతం మల్లికార్జున నగర్‌లో భవాని చారిటబుల్ ట్రస్ట్ నిధులు రూ.9 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పార్కుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్థానికుల కోరిక మేరకు నిరుపయోగంగా ఉన్న కార్పొరేషన్ స్థలంలో తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పార్కును నిర్మిస్తున్నామన్నారు. నగరంలోని సంపన్నులు సమాజ సేవ చేసి వారి దాతృత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశీ నవీన్‌కుమార్, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణేశ్వరరావు, కంటిపూడి శ్రీనివాస్, జవ్వాది మురళీకృష్ణ, పాలవలస భద్రం, బుడ్డిగ రవి, మళ్ల వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్య జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): చేనేత పితామహుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రగడ కోటయ్య 110వ జయంతిని శనివారం నిర్వహించారు. స్థానిక తుమ్మలావ శ్రీ భావనా ఋషి ఆలయ ప్రాంగణంలోని పాద్మశాలీ భవన్లో వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ నగర సభ్యులు కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవాంగ, పద్మశాలి, కర్ణభక్త, పట్టుసాలి, కరికాల భక్త మొదలగు చేనేత కులాల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందం రాధాకిషన్ అధ్యక్షత వహించారు. నగరంలో కోటయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి వీవర్స్ ఫ్రంట్ కృషి చేయాలని కేకే సంజీవరావు కోరారు. కార్యక్రమంలో సప్పా ఆదినారాయణ, బళ్ల శ్రీనివాసరావు, జొన్నాదుల రమేష్‌బాబు, వానపల్లి వెంకటేశ్వరరావు, కట్టా శివప్రసాద్, పాల్గొన్నారు.

అంతరిక్షంపై అవగాహన పెంచుకోవాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే అంతరిక్షంపై అవగాహన పెంచుకోవాలని, చదువుతో పాటు అనేక పరిజ్ఞాన విషయాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మండలంలోని శాటిలైట్‌సిటీ జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సర్వశిక్ష, ముస్కాన్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. స్పేస్ ఎడ్యుకేటర్లు విద్యార్థుల్లో విజ్ఞానపరమైన ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొదటి విడతగా 10 జిల్లాల్లో నిర్వహిస్తున్నారని, తన అభ్యర్థన మేరకు సైన్స్ సిటీ స్పేస్ సీఈవో కేశినేని వెంకటేశ్వరరావు, ముస్కాన్ సంస్థ నిర్వాహకులు ప్రదేశ్ దేవనాథ్ విద్యార్థులకు టెలీస్కోప్, రోబోటిక్స్, వర్చ్యువల్ రియాలటీ, డ్రోన్లు వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించడమే కాకుండా ఈ సాంకేతికాలు ప్రస్తుత కాలంలో ఎలా ఉపయోగపడుతున్నాయో వివరిస్తూ ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవరావు, జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు, ఏపీసీ సుభాషిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.40 లక్షలు

బిక్కవోలు, జూలై(ఆంధ్రజ్యోతి): కొంకుదురులోని శ్రీవీరేశ్వర, సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ముఖమండపం పునరుద్ధరణ పనులకు జిల్లా ఆలయ పునరుద్ధరణ శ్రేయోనిధి నుంచి రూ.40 లక్షలు మంజూరు చేస్తూ దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నుంచి ఉత్తర్వులు అందినట్టు శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఆలయంలో ముఖమండప పునరుద్ధరణ పనులకు రూ.60 లక్షలు అవుతుందని అంచనా వేయగా ఇందులో మాచింగ్ గ్రాంట్‌గా గ్రామస్థులు రూ.20 లక్షలు సమకూర్చారని దీంతో రూ.60 లక్షలతో ముఖమండప పునరుద్ధరణ పనులు చేపడతామన్నారు.

ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం


ఏబీవీపీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ

రాజమహేంద్రవరం సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని వీటీ డిగ్రీ కళాశాల వద్ద ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఏబీవీపీ దిష్టి బొమ్మను దహనం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టి నవతారకేష్ మాట్లాడుతూ ఒరిస్సాలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిపై నిరాధార ఆరోపణలు చేస్తూ తమ సంఘాన్ని దోషిగా చూపిస్తూ ఏబీవీపీ నాయకులు తమ సంఘ దిష్టిబొమ్మను దహనం చేశారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలో బీజేపీ పాలనలో మహిళలపై దాడులు అఘాయిత్యాలు జరుగుతుంటే ఏబీవీపీ కళ్లు మూసుకుందని ధ్వజమెత్తారు. ఒలింపిక్స్‌లో రెజ్లర్లను లైంగికంగా వేధించిన ఆరోపణలు ఉన్న బ్రిజు భూషణ్‌ను అరెస్టు చేసే దమ్ములేని కేంద్రం ప్రభుత్వానికి ఎన్ఎస్‌యూఐను ప్రశ్నించే హక్కులేదన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరాల నందకిషోర్, పోసికుమార్, రవి, పవన్, గిరి, శివ, జాన్, ప్రశాంత్, సుధీర్, వంశీ పాల్గొన్నారు.

చంద్రేడులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

రంగంపేట, జూలై 26(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెదరాయవరంలో అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామంలో రూ.3.25 కోట్లతో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామస్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద, ఎలుగుబంటి సత్తిబాబు, ఉద్దండ్రావు శ్రీను, కొమ్మన రాంబాబు, పూసల శ్రీను, అడబాల వెంకట్రావు, మోదుకూరి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

రంగంపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈలకొలను గ్రామంలో శనివారం ఎక్సైజ్ పోలీసులు సారా స్థావరాలపై దాడి చేశారు. ఈ సందర్భంగా ఎ1 పేరూరి నాగన్న, ఎ2 కోట బూరయ్య అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 20 లీటర్ల సారా, ఒక ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ సుధ తెలిపారు.

'మిథున్ రెడ్డికి బెయిలివ్వాలి'

రాజమహేంద్రవరం సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు చేసి జైలులో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ఆయనకు బెయిల్ ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తి స్వేచ్ఛ ఐదేళ్ల క్రితం వరకు కాపాడారని. కాని ఇప్పుడు హరించబడుతోందన్నారు.

ఈసారి పుష్కలంగా!


పుష్కర ఎత్తిపోతల పథకం

» రంగంపేటకు పుష్కర ఎత్తిపోతల నీరుపై ఆశాభావం
» సాగునీటి సాధన కమిటీ కృషి
» పంట కాలువల శుద్ధితో మార్గం సుగమం

రంగంపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రంగంపేట మండలానికి పుష్కర ఎత్తిపోతల నీరు పుష్కలంగా అందే సూచనలు కనిపిస్తున్నాయి. మండలానికి ప్రధానంగా చాగల్నాడు, వెంకటనగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు అందుతుంది. అయితే పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఆరు గ్రామాలకు చెందిన మూడువేల ఎకరాలకు నీటి కేటాయింపు ఉంది. ఇందులో గండేపల్లి మండలం బొర్రంపాడు పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి రంగంపేట మండలం పెదరాయవరం, చంద్రేడు, వడిశలేరు గ్రామాలకు చెందిన సుమారు 1200 ఎకరాలకు నీరందే ఏర్పాటు ఉంది. అలాగే బొర్రంపాడు ఎత్తిపోతల పథకం ఎడమ కాలువ నుంచి మర్రిపూడికి, కుడికాలువ నుంచి కోటపాడు, వెంకటాపురం గ్రామాలకు చెందిన 1800 ఎకరాలకు నీరు అందవలసి ఉంది. వాస్తవానికి 3000 ఎకరాలకు గాను వెయ్యి నుంచి 1200 ఎకరాలకు ఇంతవరకు నీరందుతోంది. కూటమి పాలనలో ఆరు గ్రామాలకు చెందిన 3 వేల ఎకరాలకు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చొరవతో సాగునీటి సాధన కమిటీ మండల కన్వీనర్ పుట్టా సోమన్నచౌదరి కమిటీ సభ్యులతో 3 నెలలు వ్యవధిలో పుష్కర ఎత్తిపోతల పథకానికి సంబంధించి జగ్గంపేట, నాయకంపలి, యర్రంపాలెం గ్రామాల్లో జరిగిన పలు సమావేశాలకు హాజరై పుష్కర వాటా నీరుపై బలమైన వాదన వినిపించడంతోపాటు అలాగే పుష్కర ఈఈ రాజేశ్వరరావు, సాగునీటి సంఘం డీసీ అధ్యక్షుడు పాలకుర్తి లక్ష్మీపతిరావులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఇటీవల సాగునీటి సంఘాల ద్వారా పంట కాలువలను శుద్ధి చేయడంతో మండలంలో ఆరు గ్రామాలకు నీరు అందడానికి ఇప్పుడు మార్గం ఏర్పడింది.


పుష్కర ఎత్తిపోతల పైపులైన్

రంగంపేట, దొడ్డిగుంటకు నీరివ్వాలి

మండలంలోని ఆరు గ్రామాలతో పాటు అవకాశం ఉన్న రంగంపేట, దొడ్డిగుంట గ్రామాల ఆయకట్టుకు నీరివ్వాలని సోమన్నచౌదరి విజ్ఞప్తి చేశారు. అలాగే బొర్రంపాడు ఎత్తిపోతల పథకాన్ని వేధిస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిష్కరించి మండలానికి పూర్తి న్యాయం చేయాలని పుష్కర అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కాగా పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా మర్రిపూడిలో 800 ఎకరాలు, కోటపాడులో 700, వెంకటాపురంలో 500, పెదరాయవరం 425, చంద్రేడు 350, వడిశలేరు 225 ఎకరాల ఆయకట్టు ఉంది.

ఆర్థిక సమానత్వ సాధనే పీ4 లక్ష్యం

» బంగారు కుటుంబం నిర్మాణంలో భాగస్వాములుకండి
» తహశీల్దార్, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ ప్రశాంతి


పారిశుధ్య కార్మికులకు సర్టిఫికెట్ అందించి అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి, కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సమానత్వం సాధన లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో పీ4 మార్గదర్శి-బంగారు కుటుంబాలు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ఆ దిశగా జిల్లా పరిధిలో మార్గదర్శుల గుర్తింపు వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. రాజమహేంద్రవరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం సాయంత్రం తహశీల్దార్లు, ఎంపీడీవోలతో ఆమె సమీక్ష నిర్వహించారు. జీవితంలో ఎదగాలంటే తోడు నిలిచే వారు అవసరమన్నారు. ఒక మార్గదర్శి ఒక కుటుంబాన్ని లేదా మరిన్ని కుటుంబాలను దత్తత తీసుకోవచ్చన్నారు. ఈ క్రమంలో గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో ఉన్న అధికారులు నిష్టతో పనిచేసి మార్గదర్శుల గుర్తింపు, కుటుంబాల ఎంపిక క్షేత్రస్థాయిలో వేగవంతంగా జరిగేలా నియోజకవర్గ స్థాయిలో ఉన్న ఇతర అధికారులతో సమన్వయం, స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం చేయాలని సూచించారు. తాను ఒక కుటుంబాన్ని పీ4 ద్వారా దత్తత తీసుకున్నట్టు ప్రతి అధికారి, ఉద్యోగులు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని వారి సమగ్ర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, ఆర్డీవోలు ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, తహశీల్దార్లు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత జీవన విధానంలో భాగం..

స్వచ్ఛత ప్రతిఒక్కరి జీవన విధానంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్, రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రశాంతి అన్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు ప్రతిష్టాత్మక ప్రామిసింగ్ స్వచ్ఛ్ షహర్ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఈ అవార్డు రావడానికి కారకులైన ఉత్తమ కార్మికులు, అధికారులకు శనివారం రాత్రి స్థానిక ఆనం కళా కేంద్రంలో సత్కారం జరిగింది. దీనికి కలెక్టర్‌తో పాటు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ దేశాల్లో రోడ్లు, డ్రైన్లు ఎంతో పరిశుభ్రంగా ఉంటాయని, కానీ ఇక్కడ రోడ్లు పైన చెత్త, కాలువల్లోను ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తుంటాయన్నారు. పౌరులు ఒక బాధ్యతగా తీసుకుని రోడ్లపై, కాలువలో చెత్త వేయకపోవడం పారిశుధ్య కార్మికులకు మనమిచ్చే గౌరవమని కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రధానిగా మోదీ బాధ్యతలు తీసుకున్నాక దేశం స్వచ్ఛత వైపు పయనిస్తోందన్నారు. ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ రాజమహేంద్రవరానికి ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్ అవార్డు రావడం గర్వకారణమన్నారు. 2025లో మొదటి స్థానం సాధించే దిశగా ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను, శానిటేషన్ విభాగ అధికారులను సత్కరించి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానపు యేసు, కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, శైలజవల్లి, ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న, ఎండీ అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

ప్రకృతి సాగుపై రైతుల్లో మక్కువ పెరగాలి

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకునే విదంగా వారిలో చైతన్యం తీసుకు రావాల్సిన భాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మహాలక్ష్మి పేట ఏరియాలో రైతు రాజగిరి శ్రీనివాస్ చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలను ఎమ్మెల్యేకు వివరించారు. జీవామృతం తయారీపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీవామృతాన్ని పిచికారి చేసేందుకు డ్రోన్లను కూడా వినియోగిస్తున్నామని ప్రయోగాత్మకంగా పిచికారీ నిర్వహించారు. అలాగే రైతులకు ప్రకృతి వ్యవసాయం, కషాయాల తయారీపై అవగాహన కలిగించారు.

ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయం

అనపర్తిలోని సాయి మాధవి డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 12 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. మేళాకు 221మంది హాజరుకాగా 97మందికి ఉద్యోగావకాశాలు లభించగా వారికి నియామక పత్రాలు అందజేశారు.


అనపర్తిలో డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

మోదీ పాలనపై బీజేపీ శ్రేణుల వేడుకలు

దేశంలో ప్రధాన మంత్రిగా ఇందిరా గాంధీ పాలన చేసిన 4078 రోజుల రికార్డును నరేంద్ర మోదీ అధిగమించడం ఎంతో ఆనందకరమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తిలోని కూటమి కార్యాలయంలో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుసగా మూడు సార్లు ప్రధాని పదవి చేపట్టిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును కూడా మోదీ సమం చేశారన్నారు. ఇదిలా ఉండగా కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమర వీరులకు బీజేపీ నాయకులు నివాళులర్పించి వారి త్యాగాలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మల్లిడి అనంతరెడ్డి, ప్రిన్సిపాల్ రామభద్రారెడ్డి, నాయకులు తమలంపూడి సుధాకరరెడ్డి, రావాడ నాగు, ఎన్ఆర్‌కె ప్రసాదరెడ్డి, దత్తుడు శ్రీను, ఆళ్ల గోవిందు, గొల్లు హేమతులసి, గిరిడా గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

సీతానగరం పీహెచ్‌సీ తనిఖీలో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు


సీతానగరం పీహెచ్‌సీని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

సీతానగరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. శనివారం సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించి స్లాబ్ లీక్ అవుతోందని, విద్యుత్ వైరింగ్ అంతా పాడయిందని గుర్తించి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు డీఎంహెచ్‌వో చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు రాజీవ్, చైతన్య, శైలజారాణి, సీసీ బి.రాజు, వై.సుబ్బారాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ అయిన టీచర్లకు జీతాలు చెల్లించాలి

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలలు కావస్తున్నా ఇంకా జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఏ.షరీఫ్ అన్నారు. శనివారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని డీఈఓ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో టీచర్లు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలకు కేబినెట్ ఆమోదం కావాలని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అలాగే, ఉపాధ్యాయులకు పీ4 కార్యక్రమం అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ పోరాటం సాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ ఉపాధ్యక్షురాలు విజయగౌరి, కోశాధికారి యూఎస్ఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు శ్రీమణి, రమేష్, దయానిధి, ఎం.శ్రీనివాస్, ప్రకాష్‌రావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రూపస్‌రావు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం డీఈవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

గోకవరం నుంచి పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు

గోకవరం, జూలై 26(ఆంధ్రజ్యోతి): గోకవరం ఆర్టీసీ డిపో నుంచి పలు పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక లగ్జరీ బస్సు సర్వీసు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ మార్గరేట్ శనివారం తెలిపారు. ఈనెల 31న తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం, విష్ణుకంచి, శివకంచి, శ్రీకాళహస్తి, విజయవాడ ఇంద్రకీలాద్రికి ఈ సర్వీసులను నడుపుతున్నామన్నారు. ఈ బస్సు ఆగస్టు 4న తిరిగి గోకవరం చేరుకుంటుందని చెప్పారు.

ట్రైనీ ఎస్ఐగా నాగమణి

గోకవరం, జూలై 26(ఆంధ్రజ్యోతి): గోకవరం పోలీస్ స్టేషన్‌కు ట్రైనీ ఎస్ఐగా బి.నాగమణి శనివారం విచ్చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ప్రాక్టికల్ ట్రైనింగ్ నిమిత్తం ఇక్కడకు వచ్చినట్టు ఆమె చెప్పారు. పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు, విధివిధానాలు, ప్రజా సమస్యలను తెలుసుకుంటానన్నారు.

పాఠశాలకు బెంచీలు, కుర్చీలు అందజేత

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక గాంధీపురం-2 సుంకర భాస్కరరావు నగర పాలక ఉన్నత పాఠశాలకు బెంచీలు, కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, యియ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ..ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ తనిఖీ

ధవళేశ్వరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం సాయంత్రం ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసిన దక్షిణ మండలి డీఎస్పీ భవ్యకిషోర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. రిసెప్షెన్ కంప్లైంట్ రిజిస్టర్, డైలీ కేసు రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టరు, నైట్ బీట్ రిజిస్టర్ వంటి వివిధ రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ స్టేషన్ సీఐ టి.గణేష్, ఎస్ఐలు క్రాంతి కుమార్, హరిబాబుకు పలు సూచనలు చేశారు.

ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల సెంటర్ ఫర్ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ ఆధ్వర్యంలో ఆర్‌జీ టెక్ వారు రెండురోజులపాటు జాబ్‌మేళా నిర్వహించారని ప్రిన్సిపాల్ బీవీ తిరుపణ్యం తెలిపారు. వివిధ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలకు చెందిన 40 మందికి పైగా విద్యార్థులు రాత, మౌఖిక పరీక్షలో పాల్గొన్నారని, వాటిలో విజేతలకు శనివారం చివరి రోజున నియామకపత్రాలు అందజేశామని తెలిపారు. ఆర్‌జీ టెక్ కంపెనీ ప్రతినిధులు పోలుబోతు రమాకాంత్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ వై.స్వర్ణశ్రీ, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ పీవీబీ సంజీవరావు, జి.శరత్‌బాబు, మధులత, దీప్తి, శారద, లలిత రమ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాల అందజేత

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): హుకుంపేట జడ్పీ హైస్కూల్లో 2024-25 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాజమహేంద్రవరం పృథ్వి వెంకటరాజు మెమోరియల్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు ఎస్ఆర్ పృథ్వి నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, పుస్తకాలు అందజేశారు. అనంతరం పృథ్విని అధ్యాపకులు సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకుడు పీవీ రమణ నిర్వహించారు.

శిక్షణకు బిక్కవోలు ఎంపీడీవో


బిక్కవోలు, జూలై(ఆంధ్రజ్యోతి): ఈనెల 28 నుంచి వచ్చే నెల 26 వరకూ సామర్లకోట ఈటీసీ సెంటర్ నిర్వహించే శిక్షణా తరగతులకు హాజరుకానున్నట్టు స్థానిక ఎంపీడీవో వి.శ్రీనివాస్ శనివారం తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాలపై శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణా కాలంలో ఏవో వి.నాగేంద్రప్రసాద్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా వ్యవహరిస్తారని చెప్పారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: హరిహర వీరమల్లు
సూర్యమినీ	: మహావతార్ నరసింహ
సూర్యప్యాలస్	: హరిహర వీరమల్లు
స్వామి	: హరిహర వీరమల్లు
శివజ్యోతి	: హరిహర వీరమల్లు
అనుశ్రీ(సాయికృష్ణ)	: హరిహర వీరమల్లు
రాజా	: హరిహర వీరమల్లు
ఊర్వశి	: హరిహర వీరమల్లు
రంభ	: ది ఫెంటాస్టిక్ ఫోర్
మేనక	: సూర్య S/O కృష్ణన్
అప్సర	: హరిహర వీరమల్లు
కుమారి	: ----
అశోక	: జూనియర్
వీఎస్ మహల్(నామవరం)	: హరిహర వీరమల్లు
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: హరిహర వీరమల్లు
వెంకటసూర్య(కడియం)	: హరిహర వీరమల్లు
సత్యగౌరి (అనపర్తి)	: హరిహర వీరమల్లు
సూర్యశ్రీ (అనపర్తి)	: హరిహర వీరమల్లు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: హరిహర వీరమల్లు
రామకృష్ణ(కోరుకొండ)	: జూనియర్
గీతాసినిమాస్ (సీతానగరం)	: హరిహర వీరమల్లు
శ్రీనివాస (గోకవరం)	: జూనియర్
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: హరిహర వీరమల్లు
లలితామహల్(రంపచోడవరం)	: హరిహర వీరమల్లు
నవయుగ(చింతూరు)	: హరిహర వీరమల్లు





పర్యాటక.. కడియం!

పచ్చటి నర్సరీలకు.. పర్యాటక శోభ

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కడియం నర్సరీలు.. కంటికి కనిపించే స్వర్గధామం.. వేల రకాల మొక్కలు..అరుదైన పండ్ల జాతులు.. ఔషధ మొక్కలు..ఇదో మొక్కల లోకం..కనువిందు చేసే ప్రపం చం..ఊళ్లకు ఊళ్లలో పరుచుకున్న ఈ వనానికి మరింత హంగులు అద్ది.. మెరుగులు దిద్ది అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించే విధంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో 14 ఏకో టూరిజం ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను నిర్మిస్తుండగా ఉమ్మడి తూర్పుగోదావరికి కడియం నర్సరీలకు ఆ అవకాశం దక్కింది. టూరిజం శాఖ ఇప్పటికే రూ.4.95 కోట్లతో టెండరు పిలిచింది. కాంట్రాక్టరుతో ఒప్పందం అనంతరం పనులు ప్రారం భమవుతాయి.నర్సరీల్లోని మౌలిక సదుపాయాలు మెరుగు పరిచి..పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేస్తారు.అంతర్గత రోడ్లు, అదనపు హంగులు జోడిస్తారు. వివిధ రకాల మొక్కల ప్రదర్శన, చిన్న ఎగ్జిబిషన్లు,సీజనల్ పుష్పోత్స వాలు, గోదారోళ్ల రు చుల రెస్టారెంట్లు, కాఫీ షాపులు, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్, పార్కింగ్ ఏరియాలు,కాలువగట్టు బ్యూటిఫికేషన్, బోటింగ్ ఏర్పా టు చేస్తారు. పర్యాటకుల అభిరుచికి అనుగుణంగా ఒక పెద్ద ఆర్చిని నిర్మిస్తారు. పొట్టి లంక నుంచి కడియపులంక వరకూ 28 స్టాల్స్‌ని నిర్మి స్తారు. పర్యాటకులకు వసతి కల్పిస్తారు. నర్సరీలతో ముడిపడిన అనుబంధ రం గాలపై కూడా దృష్టి సారి స్తారు. మొత్తంగా కడియం నర్సరీలను విదేశీ పర్యాటకులు సైతం ఔరా అనే విధంగా తీర్చిదిద్దు తారు.కడియం, కడియ పులంక, వేమగిరి, మురముండ, మాధవరాయుడుపాలెం, జేగురుపాడు, దుళ్ల, కడియపుసావరం, మండపేట రూరల్ మండలంలోని పాలతోడు, వెలగతోడు తదితర ప్రాంతాల్లోని సుమారు 5 వేల ఎకరాలకుపైగా నర్సరీలు విస్తరించి ఉన్నాయి.

కడియంలో రూ.5 కోట్లతో అభివృద్ధి చేయనున్న ఎకో టూరిజం ఎక్స్‌పీరియన్స్ సెంటర్





అందంగా తీర్చిదిద్దుతాం: కలెక్టర్

కడియం నర్సరీలను పర్యాటకపరంగా తీర్చిదిద్దే విధంగా ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. దీంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. గ్రీన్ ఆర్గానిక్ వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువులను తయారు చేయిస్తాం.



అంతర్జాతీయ ఖ్యాతి ఖాయం: మంత్రి దుర్గేష్

కడియం నర్సరీలకు అంతర్జాతీయంగా ఖ్యాతిని తీసుకొస్తాం. ఈకో టూరిజం ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం. కాలువ గట్టును కూడా అభివృద్ధి చేస్తున్నాం.



అలా.. కాణిచ్చేద్దాం!

గ్రాము రూపు కొనాలన్నా కష్టమే

శ్రావణమాసం వచ్చిందంటే బంగారానికి ఎక్కడ లేని డిమాండ్ వచ్చి పడేది.. ఎందుకంటే ప్రతి కుటుంబంలో ఒక గ్రాము లక్ష్మీదేవి రూపు కొనుగోలు చేయాలనే తలంపు ఉండేది.. ప్రస్తుతం పెరిగిన ధరల నేపథ్యంలో గ్రాము బంగారం మోయలేక చాలా మంది కాణి రూపుల వైపు చూస్తున్నారు.. మరికొంత మంది అయితే బంగారానికి ప్రత్యామ్నాయం ఏమిటా అని ఆలోచిస్తున్నారు..

- శ్రావణంలోనూ బంగారమే!
- కాణి రూపులకు డిమాండ్
- పెరిగిన బంగారం ధరలే కారణం
- ప్రస్తుతం తులం రూ.99,930
- గ్రాము రూపు రూ.10,250
- కొనుగోలుదారుల వెనకడుగు
- ఆచితూచి వ్యాపారుల అడుగులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

శ్రావణం అంటేనే సర్వ శుభకరం.. శుభ ఘడియలే..పండుగలు, వివాహాలు, గృహ ప్రవేశాలు,పూజలు,నోములు, వ్రతాలు.. ఇలా ఈ మాసమంతా శుభకార్యాలు, ఆధ్యాత్మిక శోభతో అలరారుతుంది.అమ్మవార్ల ఆలయాలు కిటకిటలాడుతుంటాయి. మహిళలు ఈ మాసమంతా ఇంటిని లక్ష్మీదేవి ఆలయంగా భావిస్తూ ధూప, దీప నైవేద్యాలతో కొలుస్తారు. ఇక ఇది ముహూర్తాల నెల కావడంతో బంగారానికి డిమాండ్ ఉన్నా.. మంగళ సూత్రాలు, తాడు, ఉంగరాలు వంటి ప్రధానమైన వాటితో సరిపెడుతున్నారు. పసిడి ధరలు పరిగణనలోకి తీసుకుని వరలక్ష్మి రూపులు కాణితో సరిపెడుతున్నారు.

ఏడాదిలో రూ.29 వేలు పెరుగుదల

బంగారం ధరలు గత మూడేళ్ల నుంచీ పరుగులు పెడుతున్నాయి. గత ఏడాది ఇదే నెలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.70 వేలు ఉంది. శనివారం చూస్తే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,930లు ఉంది. 22 క్యారెట్ల ధర రూ.91,600 ఉంది. దీంతో గ్రాము రూపునకు రూ.11 వేలు వెచ్చించాల్సి వస్తోంది. 700 మిల్లీ గ్రాములు అణా ఎత్తుకు రూ.8 వేలు, 350 మిల్లీల అర్ధనాకు రూ.4 వేలు చెల్లించాల్సి వస్తోంది. కనీసం 200 మిల్లీల కాణి ఎత్తు కొందామన్నా రూ.2500 వరకూ ఉంది. ఇది ఒకసారి కిందపడితే మళ్లీ కంటికి కనిపించనంత పరిమాణంలో ఉంటుంది.ప్రస్తుత ధరలు చూస్తే వెండి రూపులకు డిమాండ్ పెరగొ చ్చని చెబుతున్నారు. వెండి కేజీ రూ.1,18,000లు ఉంది. ఇత్తడి, రాగి రూపుల ప్రసక్తి ఇప్పటి వర కూ లేదు. బంగారం ధరలను బట్టి అవి కూడా మార్కెట్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

రూ.200 కోట్ల వ్యాపారం?

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 50 వరకూ పెద్ద మాల్స్ ఉండగా.. 2 వేల వరకూ మామూలు దుకాణాలు ఉన్నాయి. ఓ మూడేళ్ల కిందట వరకూ శ్రావణం వచ్చిందంటే సుమారు రూ.200 కోట్ల వ్యాపారం జరిగేది. దీంట్లో రూ.50 కోట్ల వరకూ రూపుల వ్యాపారమే ఉండేది. కానీ ఇప్పుడు ఆ అంకె కాస్త అటూ ఇటుగా అలాగే ఉన్నా కొనుక్కొనే వారి సంఖ్య మాత్రం తగ్గినట్లు కనిపిస్తోంది.ఇప్పుడు గ్రాము రూ.10 వేల చొప్పున ఓ వంద రూపులు అమ్మితే రూ.కోటి వ్యాపారం జరిగిపోతోంది. ప్రస్తుత ధరల వల్ల జనం వెనక్కి తగ్గుతుండడంతో వ్యాపారులు వెన కడుగు వేస్తున్నారు. రూపుల వ్యాపారాన్ని ఈసారి విరమిం చుకున్నా మని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. అయితే శ్రావణం, ముహూర్తాల వల్ల ఓ 20 రోజుల నుంచీ వ్యాపారం బాగానే జరుగుతోం దని మరికొందరు అంటున్నారు. ఇక సెంటి మెంటుగా..ఎప్పుడూ గ్రాము రూపే అని భావించే వాళ్లు అప్పు చేసైనా కొంటున్నారు.

అపురూపమే!

శ్రావణంలో వరలక్ష్మీ వ్రతానికి ఎంత విశిష్టత ఉందో.. పసిడికీ అంతే ప్రాధాన్యం ఇస్తారు. వ్రతంలో లక్ష్మీదేవి మెడలో రూపును అలంకరించి ఆ అమ్మవారు తన ఇంట కొలువైనట్టు భావిస్తారు.కానీ ప్రస్తుతం బంగారం గారం పోతోంది. గతంలో గ్రాము రూపును అలంకరించిన వాళ్లు ఈసారి కాణి ఎత్తుకూ జంకే విధంగా ధరలున్నాయి. రూపు కొనాలంటే రుణం తప్పదనే నానుడికి జీవం పోస్తున్నాయి.కొన్ని బంగారు దుకాణాల వారు అసలు రూపు జోలికి వెళ్లడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకో వచ్చు.

రూపుల ధరలు ఇలా..

కాణిఎత్తు	200మిల్లీలు	రూ.2,280
అర్ధనా	350మిల్లీలు	రూ.3,800
అణా	700మిల్లీలు	రూ.7,300
అరగ్రాము		రూ.5,300
గ్రాము		రూ.10,250



తాళికట్టు..శుభవేళ..

మూఢం కారణంగా 48 రోజుల పాటు శుభ ముహూర్తాలు లేవు. దీంతో పసిడి విక్రయాలు నెమ్మదించాయి. శ్రావణమాసం ఈ శుక్రవారం 25వ తేదీ నుంచి ప్రారంభం కావడంతో మళ్లీ పసిడి కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయని భావిస్తున్నారు.జూలై నెలలో 26, 30, 31 ఆగస్టులో 1, 3, 5, 7 నుంచి 14, 17 తేదీల్లో శుభ ముహూర్తాలు ఉన్నాయి.శ్రావణం తర్వాత ఆగస్టు 21 నుంచి భాద్రపద మాసం ప్రారంభమవుతుంది. శూన్యమాసం కాబట్టి ముహూర్తాలు ఉండవు. మళ్లీ సెప్టెంబరు 23 నుంచి ఉంటాయి. 8న వరలక్ష్మీ వ్రతం,16 శ్రీ కృష్ణాష్టమి ఉన్నాయి.

ఈఎస్‌ఐ ఆసుపత్రి ప్రారంభించేదెవరు!

ఆసుపత్రికి చేరుతున్న సామగ్రి - రేపు ప్రారంభమని వినికిడి



రాజమహేంద్రవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం ఉత్తుత్తి పనులకు అంతెత్తు శిలాఫలకాలు వేసి ఆడంబరంగా ప్రారంభోత్సవాలు చేయడం జనం చూశారు. నిధుల్లేక పోయినా కార్యక్రమాలు మాత్రం అట్టహాసంగా ఉండేవి. అయితే కూటమి ప్రభుత్వంలో తాము చేసిన మంచినీ చెప్పుకోడానికి నాయకులకు సమయం లేనట్లుగా కనిపిస్తోంది. అది కేంద్రం పరిధి అని ఒకరు, రాష్ట్రం పరిధి అని మరొకరు మొత్తానికి అవగాహనా లేమితో చేసిన మేలును రెండింటికీ చెడ్డ రేవడిలా చేస్తున్నారు. రాజమహేంద్రవరంలో 6 ఎకరాల్లో 14 వేల చదరపు మీటర్లలో రూ.56 కోట్లతో 12 డిస్పెన్సరీల పరిధిలో కార్మికులకు సేవలందించేందుకు ఈఎస్‌ఐ ఆస్పత్రిని అధునాతనంగా నిర్మించారు. 2019కి ముందు అప్పటి టీడీపీ ప్రభు త్వ చొరవతో కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసింది. తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో నత్తనడక తప్ప లేదు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేయడంతో మొత్తానికి నిర్మాణం పూర్తయింది. ఈ నెల 9న కేంద్రం ఆధీనంలోని ఈఎస్‌ఐ ఆస్పత్రిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించింది.అప్పటి నుంచీ పాత ఆస్పతి నుంచి కొత్త భవనంలోకి నెమ్మదిగా సామగ్రిని తరలిస్తున్నారు. సోమవారం నుంచి సేవలను కొత్త భవనంలో ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇంతా చేసి నిశ్శబ్దంగా ప్రారంభం కావడంపై విమర్శలు వినవస్తున్నాయి.ఊళ్లో ఎంపీ పురందేశ్వరి,పక్కనే కార్మిక మంత్రి సుభాశ్,ఇక్కడే జిల్లా మంత్రి దుర్గేశ్ ఉన్నా ఆస్పత్రి అనాథలా సేవ ల ను ఆరంభించాల్సి రావడంపై పలువురు మండిపడుతున్నారు.చేసిన మేలు చెప్పుకోవ డంలో ఎందుకింత అలసత్వమని ప్రశ్నిస్తున్నారు.

వేతన ఒప్పందంపై పేపరుమిల్లు యాజమాన్యం అంగీకారం

రాజమహేంద్రవరం సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఏపీ పేపరు లిమిటెడ్ కార్మికులు చేపట్టిన సుదీర్ఘపోరాటం ఫలించిందని ఏపి పేపరుమిల్లు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు అరుణ్ తెలిపారు. ఈమేరకు శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.విజయవాడలో కార్మిక శాఖ ఉన్నతాధికారులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణలో శుక్రవారం పేపరుమిల్లు యాజమాన్య ప్రతినిధులు ,కార్మిక సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో జరిగిన చర్చల్లో యాజమాన్యం దిగొచ్చిందని పర్మినెంట్ కార్మికుడికి నెలకు రూ.5,800 వేతన పెంపుదలకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. టీపీ, డీఏ, ఏరియర్స్ , కాంట్రాక్టుకార్మికుల జీతం పెంపుదల అంశాలు బుధవారం మీటింగ్‌లో ఫైనల్ చేయాలని ఉభయులు అంగీకరించినట్టు పేర్కొన్నారు.

నేడు ఆన్‌లైన్ పరీక్ష ఎక్కడ?

ఎయిడెడ్ పోస్టుల భర్తీకి పరీక్షా కేంద్రాల కేటాయింపులో గందరగోళం

- ఒక్కొక్కరికి రెండేసి హాల్ టిక్కెట్లు
- రెండు వేర్వేరు పరీక్షా కేంద్రాలు
- అయోమయంలో అభ్యర్థులు

రాజానగరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి సంబంధించి ఆదివారం పరీక్షల నిర్వహణపై అభ్యర్థులు అయోమయానికి లోనవుతున్నారు. కొంతమూరులోని ఈఏఆర్ ఎయిడెడ్ స్కూల్‌లో ఉపాధ్యాయుల పోస్టుల నియామకానికి సంబంధించిన రాత పరీక్షను నిర్వహిస్తున్నట్టుగా అభ్యర్థులకు కాల్ లెటర్లు అందాయి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో హాల్ టిక్కెట్లు తీసుకోవాలని డీఈవో కార్యాలయం నుంచి ఫోన్ల ద్వారా సమాచారం అందిందని.. కాకినాడలో ఆన్‌లైన్ పరీక్ష ఉంటుందని చెబుతున్నారు. ఈ విషయమై కాల్ లెటర్ పంపిన కరస్పాండెంట్‌ని వివరణ కోరగా ఆన్‌లైన్‌లో వచ్చిన హాల్ టిక్కెట్లకు మాకు సంబంధం లేదని, మేము కోర్టుకు వెళ్లామని కోర్టు వారు ఆన్‌లైన్ ద్వారా జరిగిన పరీక్షల ఫలితాలు ప్రకటించవద్దని కోర్టు తీర్పు ఇచ్చినట్టుగా కరస్పాండెంట్ చెబుతున్నారన్నారని అభ్యర్థులు వాపోతున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నామని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు.శంఖవరం మండలం కత్తిపూడి చెందిన బి.లావణ్యకు రాజమహేంద్రవరంలోని రాజీవ్‌గాంధీ కళాశాల పరీక్షా కేంద్రంలో పరీక్షకు హాజరుకావాలని ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌లో వచ్చింది.. కొంతమూరులోని ఈఏఆర్ ఎలిమెంటరీ స్కూల్ పరీక్షా కేంద్రంలో పరీక్షకు హాజరుకావాలని కరస్పాండెంటెంట్ క్రెప్రభాకరరావు నుంచి మరో కాల్ లెటర్ వచ్చింది. ఈఏఆర్ ఎలిమెంటరీ పాఠశాలలో 8 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి 1200 మంది అభ్యర్థులకు ఇదే విధంగా రెండు హాల్ టిక్కెట్లు, రెండు వేర్వేరు పరీక్షా కేంద్రాలకు సంబంధించి హాల్ టిక్కెట్లు అందాయన్నారు. దీంతో అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు.

ఆగస్టు 1 నుంచి ఆటోమ్యుటేషన్

సచివాలయ అడ్మిన్ల శిక్షణలో డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ

రాజమహేంద్రవరం సిటీ,జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఇళ్లు,ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాగానే యజమాని పేరున ఆస్తి బదలాయింపు (మ్యుటేషన్) ఆటోమెటిక్‌గా జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సచివాలయాల అడ్మిన్లకు ఆటోమ్యుటేషన్ విధానంపై శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోమ్యుటేషన్ విధానాన్ని వచ్చే నెల 1 నుంచి అమలు చేస్తుందన్నారు. ఎసెస్మెంట్ నెంబరు కలిగి ఆస్తి మొత్తంగా అమ్మకం జరిగిన ఇళ్లు, ప్లాట్లకు ఈ విధానం వర్తిస్తుందన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆరంభం కాగానే ఆ వివరాలు కార్పొరేషన్ ఈఆర్‌పీ ఆన్‌లైన్ విధానంతో అనుసంధానమై పన్ను వివరాలు పరిశీలించి బకాయిలు ఉంటే అవి చెల్లించిన పిదప ఆటోమ్యుటేషన్ సర్టిఫికెట్ జనరేట్ అవుతుందన్నారు. దీని ద్వారా ఆస్తి పన్ను బదలాయింపు మార్గం సులభతరమవుతుందన్నారు. జిల్లా రిజిస్ట్రార్ సత్యనారాయణ మాట్లాడుతూ వినూత్న డిటిటల్ విధానాన్ని మునిసిపల్, రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా అందుబాటులోకి తీసుకువచ్చాయని చెప్పారు.ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా 17 నగరాలు, పట్టణాలకు విస్తరించేందుకు రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ సిద్ధమైందని చెప్పారు. ఖాళీ స్థలం కొనుగోలు చేసినా ఇదే విధానంలో మ్యుటేషన్ జరుగుతుందన్నా రు. అయితే యజమాని అప్పటికే వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ చెల్లిస్తుండాలని చెప్పారు.కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్లు సిహెచ్.శ్రీనివాసరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త నేతలెవరో!

టీడీపీ కమిటీల ఏర్పాటు



- ఇప్పటికే పలువురి పేర్లు ప్రతిపాదన
- ఐవీఆర్ఎస్ ద్వారా అధిష్ఠానం పరిశీలన
- జిల్లా అధ్యక్షుడి విషయంలోనూ ఆరా

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

అధికార తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పోటీ బాగాపెరిగింది. మే నెల చివరలో మహానాడు జరిగే సమయానికి సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఇంకా పూర్తి కాలేదు. కొన్ని నియోజకవర్గాల్లో చాలా వరకూ ప్రతిపాదనల వరకూ రాగా..ఇంకా కొన్ని నియోజకవర్గాల్లో సమస్యగానే ఉంది. మహానాడు ముందు షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయిలో కుటుంబ సాధికారిక సారథులు, బూత్ కన్వీనర్, యూనిట్, క్లస్టర్ కమిటీలను పూర్తి చేశారు. తర్వాత గ్రామ కమిటీలు పూర్తి చేశారు. మండల, నగర, పట్టణ స్థాయి కమిటీలు, వాటి అనుబంధ కమిటీలపై దృష్టి పెట్టారు. ఈ కమిటీలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల సమక్షంలో ఎన్నికలు నిర్వహించి ఆయా కమిటీలకు పేర్లను ప్రతిపాదించమని చెబుతోంది.కానీ క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఎన్నికల ముందు పార్టీని నడిపించిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలనే ఒత్తిళ్లు ఆయా శాసనసభ్యులు మీద ఎక్కువగా ఉన్నాయి.ఈ నేపథ్యంలో పరిశీలకుల సమక్షంలోనే కమిటీలను ఎంపిక చేసి అధిష్ఠానానికి ప్రతిపాదనలు పంపుతున్నారు. ఇప్పటివరకూ రాజమహేంద్రవరం సిటీ, రూరల్, రాజానగరం , నిడదవోలు మండల, టౌన్ కమిటీలను ప్రతిపాదించి పంపారు. కానీ కొవ్వూరులో తేలలేదు. గోపాలపురం నియోజకవర్గం పరిధిలో ద్వారకాతిరుమల మండల పార్టీ అధ్యక్షుడిగా లంక సత్యనారాయణ పేరు ప్రతిపాదించారు. అనపర్తిలో టౌన్ కమిటీ ప్రెసిడెంట్‌గా ప్రస్తుతం ఉన్న కర్రి వెంకటరెడ్డి పేరునే ప్రతిపాదించారు. మిగతా మండలాల అధ్యక్షులను పాతవారినే కొనసాగిస్తారా, లేదా కొత్తవారికి అవకాశం ఇస్తారా అనేది స్పష్టత లేదు. ఇక్కడ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ నుంచి గెలవడంతో..టీడీపీ బాధ్యతలను ఆయన కుమారుడు మనోజ్‌రెడ్డి చూస్తున్న సంగతి తెలిసిందే. ఇక కొవ్వూరులో పార్టీలో గ్రూపుల సమస్య ఉంది. ఇక్కడ ఇంత వరకూ కమిటీల నియామకంపై సరైన మీటింగ్ జరపకపోవడం గమనార్హం. చాగల్లు మండలం నుంచి బొడ్డు కేశవ, గూడ పాటి వెంకట్ తదితరులు పోటీ పడుతుండగా, కొవ్వూరు టౌన్ నుంచి అక్కిన రాంబాబు తదితరులు ఆశిస్తున్నారు. తాళ్లపూడి మండల పార్టీ అధ్యక్షుడు నామా పరమేష్ ఉన్నారు. ఆయనను మారుస్తారనే ప్రచారం ఉంది. కొవ్వూరు రూరల్ మండల పార్టీ అధ్యక్ష పదవికి దాయన రామకృష్ణతో పాటు పలువురు పోటీ పడుతున్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకా తిరుమల కమిటీ ప్రతిపాన పూర్తయింది. మిగతా మూడు మండలాల కమిటీలు తేలలేదు. ఇక్కడ ఒక కమిటీ అయినా బీసీలకు ఇవ్వాలనే వాదన ఉంది.త్వరగా కమిటీలకు పేర్లు ప్రతిపాదించాలని అధిష్ఠానం నుంచి తీవ్ర ఒత్తిడి ఉంది. అన్నీపూర్తయిన తర్వాత వాటిని అధికారికంగా అధిష్ఠానం ప్రకటించనుంది. తర్వాత జిల్లా కమిటీని ప్రకటించనుంది. మాజీ మంత్రి కెఎస్.జవహర్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులు కావడంతో జిల్లా అధ్యక్ష పదవి ఖాళీ అయింది.దీంతో కొత్త కమిటీని నియమించాల్సి ఉంది.ఈ మేరకు అధిష్ఠానం ఆరా తీస్తుంది.

మండల పార్టీ అధ్యక్షులు వీరే?

జిల్లాలో అన్ని మండలాల కమిటీల పేర్లను . నగర, పట్టణ కమిటీల పేర్లను అధిష్ఠానానికి పంపారు. రాజమండ్రి సిటీ టీడీపీ అధ్యక్షుడిగా మజ్జి రాంబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా ఉప్పులూరి జానకిరామయ్య, ప్రధాన కార్యదర్శిగా బుడ్డిగ రాధా, కోశాధికారిగా శెట్టి జగదీశ్ పేర్లు ప్రతిపాదించినట్టు సమాచారం.రూరల్ మండల అధ్యక్షుడిగా మత్సేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దండమూడి తేజ, కడియం మండల పార్టీ అధ్యక్షుడిగా వెలుగుబంటి రఘురాం, ప్రధాన కార్యదర్శిగా వాసంశెట్టి బాలాజీ పేర్లు ప్రతిపాదించినట్టు తెలిసింది. రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండల పార్టీ అధ్యక్షుడిగా జి.తిమ్మారావు, కోరుకొండ పార్టీ అధ్యక్షుడిగా దూది కాంతారావు, రాజానగరం మండల పార్టీ అధ్యక్షుడిగా గంగిశెట్టి చంటి బాబు పేర్లు ప్రతిపాదించారు. ఇక నిడదవోలు నియోజకవర్గం పరిధిలో నిడదవోలు టౌన్ అధ్యక్షుడిగా కొమ్మిన వేంకటేశ్వరరావు, నిడదవోలు రూరల్ మండల అధ్యక్షుడిగా వెలగన సూర్యనారాయణ, ఉండ్రాజవరం మండల పార్టీ అధ్యక్షుడిగా సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల పార్టీ అధ్యక్షుడిగా అతికాల శ్రీను పేర్లు ప్రతిపాదించినట్టు సమాచారం. మిగతా చోట్ల నుంచి కూడా ప్రతిపాదనలు వెళ్లాయి. అధిష్ఠానం ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహిం చి నేతలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటుంది. అక్కడ లభించిన అభిప్రాయాల మేరకే వీరి నియామకాన్ని అధిష్ఠానం ధ్రువీకరిస్తుంది. ఇక అనుబంధ కమిటీల పేర్లను వెంటనే ఇవ్వాలని అధిష్ఠానం ఒత్తిడి చేస్తుంది. కానీ కొందరు ఇంకా జాప్యం చేస్తున్నారు. దీనికి కారణం ఇటీవల అన్ని వర్గాల నుంచి నాయకత్వం కోసం పోటీ పెరిగింది. అందరూ తమకు ముఖ్యపదవులు కావాలని కోరుతున్నారు.నేత ల ఎంపిక నాయకులకు సవాల్‌గా మారింది.



వరద గోదావరి 8

కురిసింది వాన

రాజమహేంద్రవరం సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అల్పపీడన ద్రోణి ప్రభాంతో ఎడతెరపిలేకుండా వానలు పడుతున్నాయి. జిల్లాలో గడచిన 24 గంటల్లో 316.4 మి.మీ వర్షపాతం నమోదైనట్టు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం వేకువ జాము నుంచి జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో వర్షం కురిసింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.జిల్లాలో అత్యధికంగా కోరుకొండ మండలంలో 32.2 మి.మీ వర్షం కురిసింది.అత్యల్పంగా రాజమహేంద్రవరం అర్బన్‌లో 4.6 మి.మీ వర్షం కురిసింది. ఇక రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో సీతానగరంలో 32.0 మి.మీ రంగపేటలో 24.0 మి.మీ, రాజానగరంలో 19.6 మి.మీ, గోకవరంలో 12.8 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్‌లో 12.8 మి.మీ, అనపర్తిలో 11.4 మి.మీ, బిక్కవోలులో 7.4 మి.మీ, కడియంలో 7.4 మి.మీ వర్షపాతం నమోదైంది. కొవ్వూరు డివిజన్‌లో తాళ్ళపూడి మండలంలో 29.0 మి.మీ, ఉండ్రాజవరంలో 25.2 మి.మీ, పెరవలిలో 22.8 మి.మీ, నిడదవోలులో 20.2 మి.మీ, గోపాలపురంలో 16.6 మి.మీ, నల్లజర్లలో 14.4 మి.మీ, దేవరపల్లిలో 9.4 మి.మీ, చాగల్లులో 8.6 మి.మీ, కొవ్వూరులో 4.6 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 16.7 శాతం వర్షం కురిసింది.

త్వరలో కాకినాడ, కోనసీమలో సీప్లేన్లు

రాజమహేంద్రవరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : టూరిజం అభివృద్ధిలో భాగంగా త్వరలో కాకినాడ,బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో సీప్లేను సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు.నీటిలో ఎగిరే విమానాలతో ఈ ప్రాంతాలను అలరించనున్నారు.ఈ మేరకు కేంద్రం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.వీటితో పాటు రాష్ట్రంలో అరకు, గండికోట, లంబసింగి,నరసాపురం, ప్రకాశంబ్యారేజి, శ్రీశైలం, రుషికొండ, తిరుపతి, నాగార్జున సాగర్‌లలో సీప్లేన్‌లను నిర్వహిస్తారు. ఇప్పటికే టెండర్లు పిలవడానికి ఎయిర్‌లైన్ ఆపరేటర్లకు లెటర్ ఇండెంట్ కూడా ఇచ్చినట్టు ఓ అధికారి తెలిపారు.గతంలో రాజమహేంద్రవరం అఖండ గోదావరిలో కూడా సీప్లేన్ నిర్వహణ ప్రతిపాదన ఉంది. కానీ ప్రస్తుతం ప్రస్తావన లేదు.

యుద్ధవీరులకు ఘన సత్కారం



నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సైనికులను సత్కరించిన దృశ్యం

నిడదవోలు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): దేశ సేవలో అహర్నిశలు పనిచేసిన యుద్ధవీరులను సత్కరించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు మీసాల శివ రామ హరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా తాడేపల్లి గూడెం మండలం మిలట్రీ మాధవరంలోని ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ హాలులో 12 మంది కార్గిల్ యుద్ధవీరులను ఘనంగా సత్కరించారు. దీనిలో భాగంగా ఎక్స్‌సర్వీస్ మెన్ అసోసియేషన్ హాలును అభివృద్ధి పరిచేందుకు రోటరీక్లబ్ అధ్యక్షుడు మీసాల శివ రామ హరిప్రసాద్ రూ.ఐదు వేలు, రోటరీ మెంబర్, ఎక్స్ సర్వీస్‌మెన్ పోలదాసు శ్రీనివాసరావు రూ. ఐదు వేలు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి దారపురెడ్డి శ్రీరామ ప్రతాప్, గుంటుపల్లి శివ, సానెపు వెంకట సుబ్బారావు, కోటిపల్లి సత్యనారాయణ, చేబోలు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఆకస్మిక తనిఖీలు



పట్టణంలోని ఓ కిరాణా షాపులో ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుంటున్న దృశ్యం

కొవ్వూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు పట్టణంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు శనివారం కొరడా ఝళిపించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మెయిన్‌రోడ్‌లోని బస్టాండ్ నుంచి విజయవిహార్ వరకు గల పలు దుకాణాలలో తనిఖీలు చేపట్టి 20 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ. మూడు వేలు జరిమానా విధించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లు విక్రయించే వారిపై రూ. 15 నుంచి 20 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు యాక్టు ప్రకారం షాపులు సీజ్ చేస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, మున్సిపల్ శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులు వినియోగిస్తే పంటకు నష్టం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సహకార సంఘ అధికారి వెంకటరమణ

దేవరపల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): రసాయనిక ఎరువులు అధికంగా వినియోగించినట్టయితే పంటకు నష్టం ఏర్పడటంతోపాటు భూసారం కూడా తగ్గుతుందని జిల్లా సహకార సంఘ అధికారి ఎం.వెంకటరమణ అన్నారు. యర్నగూడెం సొసైటీలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాల్లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో దేవరపల్లి మండల వ్యవసాయాధి కారి కే.కమలరాజు, సొసైటీ సీఈఓ మండా పెదబాబు, టీడీపీ నాయకులు పెనుమత్స సుబ్బరాజు, రైతులు గద్దే వెంకటరామారావు, బొల్లిన విజయభాస్కర్, గ్రామ సర్పంచ్ బొంతా భరత్‌బాబు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో కార్గిల్ 'దివస్'

తాళ్లపూడి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): తాళ్లపూడిలో నూతనంగా నిర్మించిన అక్షరసిద్ధి పాఠశాలలో శనివారం కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు చేసిన సైనిక విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సనపల సత్యకళ, హెచ్‌ఎం అడ్డాల డేవిడ్‌రాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోలియో బాలుడికి వీల్ చైర్ అందజేత

తాళ్లపూడి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పుట్టుకతోనే పోలియోతో బాధపడుతున్న బల్లిపాడు గ్రామానికి చెందిన కొడమంచిలి కార్తీక్ (12)కు మంగన్న సర్జికల్ మెటర్నిటీ నర్సింగ్ హోం డాక్టర్ మూర్తి దంపతులు శనివారం వీల్ చైర్‌ను అందించారు. కార్యక్రమంలో శ్యామల, అనపర్తి రాజు, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే ముప్పిడి



బల్లిపాడులో చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, తదితరులు

తాళ్లపూడి, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం బల్లిపాడులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన టీడీపీ నేతల సమక్షంలో బాధిత కుటుంబాలైన ఉప్పులూరి సులోచన, పల్లి శైలుకి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మద్దుకూరి శంకరం, కాకర్ల శ్రీనివాస్, దుగ్గిరాల జగదీష్, ఉప్పులూరి రమేష్, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

• సచివాలయ సిబ్బందికి హెచ్చరిక

కార్యక్రమానికి వచ్చిన సందర్భంలో కొద్దిసేపు సచివాలయ అధికారులతో మాట్లాడుతూ బల్లిపాడు సచివాలయంపై పలు ఆరోపణలు వస్తున్నాయని, ప్రజలకు సేవలు అందించడానికే సిబ్బంది ఉన్నారని, ఇకపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని సిబ్బందిని సున్నితంగా హెచ్చరించారు.

సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొందాం

• ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు



వేలచింతలగూడెంలో తుఫాన్ బాధితులకు సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

గోపాలపురం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): విపత్తుల కారణంగా ఎదురయ్యే సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొని, వాటిని అధిగమించేందుకు బాధితులకు అండగా నేనుంటానని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. వేలచింతలగూడెంలో శుక్రవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు కొన్నిళ్లు పూర్తిగా కూలిపోగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి, ఆర్‌డీఓ కే.రాణిసుష్మిత ఆ గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తిత్లీ తుఫాన్, ఉదూద్ తుఫాన్ వంటి వాటిని సీఎం చంద్రబాబు ఏనాడో సమర్థవంతంగా ఎదుర్కొని వాటిని పునఃనిర్మించారన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద ఇళ్లు కోల్పోయిన వారిని సురక్షిత ప్రాంతానికి తరలించి వారికి తాగునీరు, ఆహారం, విద్యుత్ అందించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈయన వెంట తహశీల్దార్ అజయ్‌బాబు, ఎంపీడీవో జీ.రాజమనోహన్, సీఐ నాగేశ్వర్‌నాయక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

దేవరపల్లి: కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. శనివారం పల్లంట్లలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు కొయ్యలమూడి చినబాబు, రాష్ట్ర టీడీపీ మహిళా అధికార ప్రతినిధి కొయ్యల మూడి సుధారాణి, టీడీపీ నాయకులు, ఆచంట శ్రీరామ్ ప్రసాద్; తాలూరి శ్రీనివాస్, నలమాటి నాగేశ్వరరావు, గన్నమని ప్రసాద్, చింతల దాసు, బళ్లా సూర్యచక్రం, గద్దే సుబ్రహ్మణ్యం, పరిమి శ్రీరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

• సమిశ్రగూడెం ఎస్ఐ బాలాజీ సుందరరావు

నిడదవోలు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నేటి ప్రపంచంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సమిశ్రగూడెం ఎస్ఐ బాలాజీ సుందరరావు అన్నారు. శనివారం సమిశ్రగూడెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌కు వచ్చే లింక్స్ క్లిక్ చేయడం ద్వారా ఎన్నో అనర్థాలు చోటుచేసుకొంటున్నాయన్నారు. అలాగే విద్యార్థినులు తమ మొబైల్ ఫోన్లో పోలీస్ శాఖకు చెందిన శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే



చాగల్లులో శ్రీసత్యభామ షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

చాగల్లు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): యువత స్వశక్తితో ఎదిగితే మరికొందరికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం చాగల్లు మెయిన్‌రోడ్డు పక్కన గల యూనియన్ బ్యాంక్‌కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసత్యభామ ఫ్యామిలీ షాపింగ్ మాల్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలిచే విధంగా వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. షాప్ యజమానులు పెంజర్ల సాంబశివరావు, ఆయన కుమారుడు రాజేష్, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, టీడీపీ నేతలు కరుటూరి సతీష్, లయన్స్ ప్రముఖులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయాభివృద్ధికి రూ.లక్ష విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాత

దేవరపల్లి, జూలై26 (ఆంధ్రజ్యోతి): దేవరపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి దేవరపల్లికి చెందిన ఆకుల నాగేశ్వరరావు కుమారుడు ఆకుల నాని, పద్మావతి దంపతులు శనివారం రూ.లక్ష విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ అర్చకులు కేశవాచార్యులు, దుర్గాప్రసాద్ ఆచార్యులు, వేదాశీ ర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు చిట్లుప్రసాద్, గుడ్ల వెంకటేశ్వరరావు, జీ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం

తాళ్లపూడి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ (ఎస్ఆర్‌పీ) బీ. సూర్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్ఏఈ, ఏపీవో, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బందికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు వేతన రూపంలో, పంచాయతీరాజ్ శాఖ పనులకు, తదితర 1087 పనులకు గాను రూ. ఆరు కోట్ల 46 లక్షల 60 వేల 440 ఖర్చులు చేయడం జరిగిందన్నారు. ఈ పనులన్నింటి తరఫున సామాజిక తనిఖీ బృందం రికార్డులను తీసుకున్నారని తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుంచి గ్రామ స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీవో రమాదేవి, పలుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన 108 వాహనం

• ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు



గాయపడిన యువకులు పవన్, శివ

నల్లజర్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు జరిగితే ఆ 108 వాహనమే దిక్కు... అలాంటిది ఆ వాహనమే అదుపు తప్పి ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ఇద్దరి యువకులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన నల్లజర్ల మండలం చీపురుగూడెంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలానికి చెందిన 108 వాహనం ఏలూరులో పేషెంట్‌ను దించి తిరిగి నల్లజర్ల హైవే మీదుగా వస్తుండగా చీపురుగూడెంలో సీసీ రోడ్డు పనులు పెండింగ్ ఉన్న ప్రాంతంలో గోతులు ఉండడంతో వాహనం అదుపు తప్పింది. దీంతో కుడి వైపు మార్గంలో నల్లజర్లకు బైక్‌పై వెళుతున్న సుభద్రపాలెం గ్రామానికి చెందిన చవ్వాకుల పవన్, సమతల శివను ఢీకొంది. దీంతో పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం వరకు ఈడ్చుకుంటూ వెళ్లింది. అయితే తృటిలో ఇద్దరు యువకులు ప్రమాదం నుంచి బయటపడ్డారు. పవన్‌కు నడుముపై గాయం కావడంతో వారిని తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు.

ఉధృతంగా గోదావరి

• 4,36,321 క్యూసెక్కుల నీరు సముద్రంలోకి

ధవళేశ్వరం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): సీజన్లో గోదావరికి మరోసారి ఒక మోస్తరు వరద ప్రవాహం తరలివస్తోంది. ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి, శబరి ఉధృతంగా ప్రవహిస్తూ గోదావరిలో కలుస్తూ ఉండటంతో ధవళేశ్వరం వద్ద నీటి ఉధృతి పెరుగుతోంది. దీంతో కాటన్ బ్యారేజ్ 175 గేట్లను ఒక మీటరు మేర పైకి ఎత్తి 4,36,321 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఆదివారం నాటికి మరో లక్ష క్యూసెక్కులకు పైగా ప్రవాహం పెరిగి ఐదు లక్షల క్యూసెక్కులు దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో ఎగువప్రాంతాల్లో వరద నెమ్మదించింది. భద్రాచలం వద్ద 24 గంటల వ్యవధిలో 10 అడుగుల మేర పెరిగిన నీటిమట్టం శనివారం సాయంత్రానికి 35.30 అడుగులకు చేరుకుంది. వ్యవసాయ అవసరాల కోసం కాటన్ బ్యారేజ్ నుంచి మూడు డెల్టాలకు 7700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

టీడీపీ నేత ధనుంజయుడుకి పరామర్శ



సూర్యారావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

దేవరపల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): దుద్దుకూరుకి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీడీపీ నేత కరుటూరి ధనుంజయుడు తండ్రి, మాజీ సర్పంచ్ కరుటూరి సూర్యారావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న దేవరపల్లి మండల మానవత స్వచ్ఛంద సంస్థ కమిటీ సభ్యులు శనివారం కరుటూరి ధనుంజయుడుని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ధనుంజయుడు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు రూ.10 లక్షలు విలువ చేస్తే శాంతిరథాన్ని తన తండ్రి సూర్యారావు జ్ఞాపకార్థం అందజేయనున్నట్లు తెలిపారు. మానవత సంస్థ సభ్యులు బళ్లా సూర్యచక్రం, కేసిరాజు రాజ్‌కుమార్, పప్పు వెంకటరామారావు, బండి సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

దేవరపల్లి, జూలై26 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం సాధించవచ్చని తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ శాస్త్రవేత్త పెదబాబు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం పై గోపాలపురం, నల్లజర్ల, దేవరపల్లి మండలాల్లోని వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ, ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారులకు, సిబ్బందికి గత మూడురోజులుగా ఇస్తున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి.శాస్త్రవేత్త పెదబాబు మాట్లాడుతూ మన ఆహారపంటల్లో విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడటం వల్ల అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ఏఓ వెంకన్నబాబు, మండల వ్యవసాయాధికారులు కమలరాజు, సోమశేఖర్, ఏసుబాబు, ఎన్ఎఫ్ఏ సతీశ్, డివిజనల్ ట్రైనర్ మాస్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాగోలపల్లి సొసైటీలో త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకారం

తాళ్లపూడి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): రాగోలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించి శనివారం త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. సొసైటీ అధ్యక్షుడిగా అనపర్తి ప్రసాద్, సభ్యులుగా చలపాటి శివరామకృష్ణ, బాలం చంద్రరావు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ ఈ సొసైటీ రైతులందరిదని, అందరి సహకారం ఉంటేనే సహకార సంఘాలు ముందుకు వెళతాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ ఒకరికి ఒకరు సహకారం అందించుకోవాలనే ఉద్దేశంతోనే సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో టూ మెన్ కమిటీ కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, ఏఎంసి నాదేళ్ల శ్రీరాం చౌదరి, ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, పలు గ్రామాల ఎన్డీయే కూటమి నాయకులు, పలు గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దేవంలో వ్యాపారిపై హత్యాయత్నం ...కేసు నమోదు

తాళ్లపూడి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పెద్దేవంలోని వర్షిణి వైన్‌షాపు సమీపంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుతున్న వరిగేటి చంటబ్బాయి (45) పై నలుగురు వ్యక్తులు శుక్రవారం రాత్రి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దీనిపై ఆయన శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చం టబ్బాయి జరిగిన విషయాన్ని వివరిస్తూ ... తన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వద్దకు యల్లా దివ్యతేజ, మరో ముగ్గురు అతని మిత్రులు కలిసి సాయం త్రం 7.30 నిమిషాలకు వచ్చి ఆమ్లెట్లు ఆర్డర్ చేశారని, అయితే తినేసిన తర్వాత డబ్బులు అడిగితే ఇవ్వకుండా వెళ్లిపోయారని పేర్కొన్నాడు. కొంతసేపటి సమయానికి అందులో ఒక వ్యక్తి వచ్చి మమ్మల్నే డబ్బులు అడుగుతావా అంటూ తన తలపై బీరు బాటిల్‌తో కొట్టగా, మిగిలినవారు కాళ్లతో తన్ని చంపేస్తామని బెదిరించారని తెలిపాడు. దీంతో చంటబ్బాయిని తాళ్లపూడి సాయి స్ఫూర్తి ఆసుపత్రికి తరలించారు. హెడ్ కానిస్టేబుల్ ముద్దయ్య కేసు నమోదు చేశారు. ఎస్ఐ రామకృష్ణ విచారణ జరుపుతున్నారు.

పంగిడిలో స్వచ్ఛసర్వేక్షణ్ కేంద్ర బృందం పర్యటన



గ్రామంలో పర్యటిస్తున్న స్వచ్ఛసర్వేక్షణ్ కేంద్ర బృందం సభ్యులు

కొవ్వూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా ఐ.పంగిడిలో స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్రం బృందం శనివారం పర్యటించింది. దీనిలో భాగంగా గ్రామంలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సెంటర్, ఎస్‌డబ్ల్యుఎమ్ షెడ్డులను సభ్యులు పరిశీలించారు. కేంద్ర బృందం ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి కేంద్రానికి నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోశాల నాగార్జున, ఉపసర్పంచ్ ఉప్పులూరి నానాజీ, పంచాయతీ కార్యదర్శి ముత్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సతీష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సాయికుమార్, నజీర్, మండల రిసోర్సు కోఆర్డినేటర్లు ఎం.బాపూజీరావు, పారిశుధ్య కమిటీ సభ్యులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.